నమ్మలేని నిజాలు

పెట్రోల్ ధరలు
మార్కెటు కలవరం
ప్రజకు జ్వరం.

అన్నం విస్తరి
కుక్కల పంచాయితీ
కండ బలిసి.

చేపల వర్షం
పిల్లలంతా జాలర్లు
నిబిడాశ్చర్యం.

మన నేతలు
ఉచితాల హీరోలు
పేదల డబ్బు.

– రేడియమ్
సెల్: 9291527757

నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

శ్రీనిజాలు

పంట కొరకు నీళ్ళివ్వరు
పండించే హక్కు లేదు !
ఆరుగాలం కష్టం కు
పంట కొనే దిక్కులేదు !
పడిపోయిన వడ్ల ధరలు
అటు చూస్తే గొయ్యి !
కాంటాపెట్టని సర్కార్ దొరలు
ఇటు చూస్తే నుయ్యి !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

హైదరాబాద్ గురువారం 12-11-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:88 పేజీలు:68 వెల: రూ.1/-

'సర్' పేరుతో మోదీ సర్కార్ ఓట్లను తొలగిస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 11: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు 4% రిజర్వేషన్ తొలగించాలంటున్న బీజేపీ నేతలు.. గుజరాత్‌లో ఎందుకు తొలగించడం లేదు.. అని ప్రశ్నించారు. మైనారిటీలకు ఓటు హక్కును దూరం చేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్ బంజారా భవన్‌లో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఈరోజు (బుధవారం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని, ప్రసంగించారు. సర్ (ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ) పేరుతో మైనారిటీలు, దళితులు, పేదల ఓట్లను తొలగిస్తున్నారని ఆగ్రహించారు.

మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లపై కూడా బీజేపీ రాజకీయం చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. మోదీని గద్దె దించడమే కాంగ్రెస్ లక్ష్యమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక్కటేనని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని.. మోదీ కాళ్లపై పడింది ఎవరో అందరికీ తెలుసునని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థను మౌలానా అబుల్ కలాం ఆజాద్ బలోపేతం చేశారని వ్యాఖ్యానించారు. దేశంలో వర్సిటీలతో పాటు ఐఐటీలను స్థాపించారని ప్రస్తావించారు. ఆనాటి పునాదుల వల్లే ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు రాణిస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు ఐటీఐలను ఏటీసీలుగా మార్చామని గుర్తుచేశారు. మైనారిటీల్లో చాలామంది స్కిల్డ్ యువత ఉన్నారని చెప్పుకొచ్చారు. యువత కోసమే స్కిల్ యూనివర్సిటీని తీసుకువచ్చామని వెల్లడించారు. మైనారిటీలకు విద్యా, ఉద్యోగాల్లో కాంగ్రెస్ 4% రిజర్వేషన్ కల్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-భట్టి విక్రమార్క



రెడ్డి నివాసంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు.

హనుమకొండ, నవంబర్ 11: తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించేలా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు

ఈరోజు (బుధవారం) కాజీపేటలో పర్యటించిన డిప్యూటీ సీఎం.. తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఉపముఖ్య మంత్రి అన్నారు. ఇది దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ప్రత్యేకమని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

కాజీపేట పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టికి మడికొండలో స్థానిక కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హనుమకొండ పరిధిలోని నక్కలగుట్టలో మైరా హాస్పిటల్‌ను ప్రారంభించారు. పిమ్మట వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్

విద్యా సంస్థల ఏర్పాటులో ఆజాద్ కీలక పాత్ర..

దేశ విద్యా రంగానికి ఆజాద్ బలమైన పునాది వేశారు.. సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 11(నేటి నిజం ప్రతినిధి): దేశ విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ బలమైన పునాది వేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఐఐటీలు, ఉస్మానియా, కాకతీయ ఇంజినీరింగ్ కళాశాలల వంటి ప్రముఖ విద్యాసంస్థల ఏర్పాటుతో ఉన్నత విద్యకు ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. నాటి విద్యా విధానాలు దేశంలోని యువతకు నాణ్యమైన విద్యను అందించేందుకు దోహదపడ్డాయని తెలిపారు.

నాటి విద్యా విధానాల ఫలితంగానే నేడు భారతీయ యువత అమెరికా, యూరప్ వంటి దేశాల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఉన్నత విద్యకు పునాది వేయడంతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం వల్లే భారతీయులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు.

ఐఐటీలు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ ఇంజినీరింగ్ కళాశాలల వంటి సంస్థల ఏర్పాటు దేశ విద్యా వ్యవస్థకు ఎంతో ఉపయోగపడిందని సీఎం గుర్తుచేశారు. విద్యారంగంలో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు మంచి అవకాశాలను కల్పించాయన్నారు. నాటి విద్యా విధానాల ప్రభావం నేటికీ కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

హైదరాబాద్ లో పూర్తవ్వగానే జిల్లాల్లో -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 11:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రిని కలిసి, ఇటీవల జరిగిన తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టు నాయకుడు విరాహత్ అలి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాంనారాయణ, మోతే వెంకట్ రెడ్డి,పి.రాజేష్ లు ఉన్నారు.

ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, జర్నలిస్టుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రతా కల్పించాలని తమ సంఘం చేసిన తీర్మానాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై మంత్రి స్పందిస్తూ ముందుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్ లు ఉన్నారు.

కశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పులు..

ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 11:జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు బుధవారం కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లు గాయపడ్డారు. కుల్గాం జిల్లాలోని సీఆర్పీఎఫ్ చెక్‌పాయింట్ వద్ద ఈ ఘటన జరిగింది. టెర్రరిస్టులు బైకులపై చెక్‌పాయింట్ వద్దకు వచ్చి జవాన్లపై కాల్పులు జరిపి పారిపోయారు. జవాన్లలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అప్రమత్తమైన బలగాలు.. వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. అలాగే క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూటీఆర్) కూడా ఘటనా స్థలానికి చేరుకున్నాయి. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. పారిపోయిన ఉగ్రవాదుల కోసం గాలింపు చేపట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. చెక్ పాయింట్ ప్రాంతంలో భద్రతను పూర్తిగా కట్టుదిట్టం చేశారు. ఆ ప్రాంతంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

వంశధార కవిత్వం అద్భుతం -పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్



'వంశధార' వచన కవితా సంపుటిని ఆవిష్కరించిన పోలీస్ కమీషనర్ విసి సజ్జనార్. చిత్రంలో డా॥మామిడి హరికృష్ణ, మౌనశ్రీ మల్లిక్, రచయిత కానిస్టేబుల్ కురిటి నారాయణరావు తదితరులు.

హైదరాబాద్, నవంబర్ 11:(నేటినిజం ప్రతినిధి): బంజారాహిల్స్‌లోని టీజీఐనీసీలో @hydcity police ఐటీ సెల్ కానిస్టేబుల్ నారాయణరావు కురిటి రచించిన 'వంశధార' వచన కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం 11వ తేదీ బుధవారం రోజున జరిగింది. దూత రామ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు.

సజ్జనార్ మాట్లాడుతూ..సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, నిరంతరం విధుల్లో బిజీగా ఉంటూనే నాలుగేళ్ల పాటు శ్రమించి ఇంత చక్కటి పుస్తకాన్ని ఆయన తీసుకురావడం సిటీ పోలీస్‌కు గర్వకారణం.

బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న పోలీస్ సిబ్బంది చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా.. క్రీడలు, పుస్తక పఠనం, సంగీతం, రచనలు, యోగా వంటి సృజనాత్మక అభిరుచులను అలవర్చుకుని మానసిక ప్రశాంతత పొందాలి.

ఏఐ సాంకేతికత ఎంత విస్తరించినా మానవ హృదయం నుంచి వచ్చే భావోద్వేగాలను, పుస్తకం ఇచ్చే స్పర్శను ఎప్పటికీ భర్తీ చేయలేదు.

కానిస్టేబుల్ నారాయణరావుకు నా హృదయ పూర్వక అభినందనలు అంటూ కవిని ప్రశంసిం చారు. విశిష్ట అతిథిగా వచ్చిన బీసీ స్టడీ సర్కిల్ చైర్మన్ డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. ఏ సంస్కృతి అయినా నదీ తీరాల్లోనే ప్రారంభమవుతుందని, నదులు మానవ మనుగడకు ఎంతో ఉపకరిస్తాయని, వంశధార పేరుతో నారాయణరావు కవిత సంపుటిని తీసుకురావడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు.

అనంతరం సినీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ పుస్తక సమీక్ష చేస్తూ.. నారాయణరావు కవిత్వం వస్తు వై విధ్యంతో శిల్పశో భితంగా ఉందని, మారుతున్న ఆధునికతను, అర్థం చేసుకుని నవ్య రీతుల్లో కవిత్వం రాశారని వంశధార కవితా సంపుటి తనకు మంచి పేరు తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిఖరం రాజ్ కుమార్, సాయి కృష్ణ పాల్గొని కవిని అభినందించారు. ఆవిష్కరణ అనంతరం తన తల్లిదండ్రులకు కావ్యా ని ఘనంగా అంకితం ఇచ్చారు. అనంతరం కవి స్పందిస్తూ ఇంతలా ప్రోత్సహించిన అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

చురక

అమ్మకాలు కొనుగోళ్లు
అన్నీ ఆన్ లైన్ లోనే
కార్పొరేట్ దిగ్గజాల
కనుసన్నల చైన్ లోనే.
చిన్నచిన్న వ్యాపారులు
చితికిపోయే దుస్థితి
డిజిటల్ మార్కెట్టును
ఢీకొట్టని పరిస్థితి



-వేల్పుల నారాయణ
9440433475

రాధశ్రీ రాగాలు

జీవకళ భాసిల్ల
చేతమ్ము రంజిల్ల
రామని కథను "మొల్ల"
వ్రాసె రాధశ్రీ !!
అందాల చందురుడు
అందరికి సుందరుడు
అల నీల కంధరుడు
అనును రాధశ్రీ !!



-రాధశ్రీ
సెల్:9494481210

ఆహ్వానం

అఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ మరియు
విశ్వసాహితి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో



ప్రముఖ రచయిత్రి యస్. విజయలక్ష్మి రచించిన
"ఓ ప్రేమ కథ" నవల "ప్రసన్నకు అక్షరాంజలి" కవితా సంపుటుల ఆవిష్కరణ సభ మరియు
కవిసమ్మేళన కార్యక్రమం



తేది : 16-11-2026, సాయంత్రం : 5.00 గం.లకు
వేదిక : ఆశోక్ నగర్ వెల్ఫేర్ సొసైటి హాల్, ఆశోక్‌నగర్, హైదరాబాద్

సభాకార్యక్రమం

సభాధ్యక్షులు: ఆచార్య డా॥ కడారి సత్యమూర్తి గారు, అధ్యక్షులు, ఏ.బి.బి.ఎస్. తెలంగాణ
ముఖ్య అతిథి: ప్రముఖ రచయిత్రి లలిత సంగీత గాయని శ్రీమతి సైమతి భీమన్న గారు, అధ్యక్షులు, మహాకవి భోయ భీమన్న కళాపీఠం
విశిష్ట అతిథులు: శ్రీ వైస దేవదాసు గారు, సంపాదకులు "నేటినిజం" దినపత్రిక; ఆచార్య త్రిమూర్తుల గౌరి శంకర్ గారు, పూర్వ రిజిస్ట్రారు, తెలుగు విశ్వవిద్యాలయం
ఆత్మీయ అతిథులు: డా॥ పులిపల్ల కృష్ణమూర్తి గారు, అధ్యక్షులు, విశ్వసాహితి తెలంగాణ; శ్రీ పొత్తూరి సుబ్బారావు గారు, సంపాదకులు, "సాహితీకిరణం" మాస పత్రిక
పుస్తక సమీక్ష: శ్రీమతి గోళ్ళమూడి పద్మావతి గారు, ప్రధాన కార్యదర్శి, విశ్వసాహితి తెలంగాణ
సభాసమన్వయం: ఎన్వీ. రఘువీర్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి, ఏ.బి.బి.ఎస్. తెలంగాణ

ప్రముఖ కవులచే కవి సమ్మేళనం
అంశం: ఆవ్వనిమలే

నిర్వహణ:
అఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్
విశ్వసాహితి సంస్థలు, హైదరాబాద్

సుజలాం సుఫలాం-ఎల్ నినోను ఎదుర్కొందాం

ఎల్ నినో ఇప్పుడు ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న ప్రకృతి వైపరీత్యం అసాధారణమైన వర్షాభావ పరిస్థితులు అందరి గుండెల్లో గుబులు రేపుతున్న కరవుపుక్కసి.. సముద్ర ఉపరితలాలు ఊహించని విధంగా వేడెక్కి ఉపరితలం వేడి గాలులు వర్షాభావాన్ని మేఘాలను ప్రభావితం చేస్తున్నాయి. ఇది ఒక తెలంగాణ సమస్య మాత్రమే కాదు.. ప్రపంచ దేశాల్లో అందరి సమస్య ప్రకృతి కన్నెర్ర చేస్తే రైతుల కంటతడి తప్పనిసరి పరిస్థితి అయ్యింది.. దురదృష్టవశాత్తు ఇది మానవీయ కోణం నుండి రాజకీయ కోణాల్లోకి మారింది. కొందరు మనుషులు కొన్ని రాజకీయ పార్టీలు దీనిని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. నీటిపారుదల మీద ఆధారపడే అన్ని ప్రధాన పంటలను ఈ ఎల్ నినో గరిష్ఠంగా ప్రభావితం చేస్తుంది రైతన్నలు తప్పనిసరిగా అంగీకరించాల్సిన నిప్పులాంటి నిజం ఇది.

పంటలు వేసి వర్షాలు తగినంత కురవక ఎండిన పంటలు చూసి గుండెలు అవిసే పరిస్థితి ఇది.. అందుకే రాష్ట్ర ప్రభుత్వం చెప్పటానికి కఠినమైనా ఈ కరువు పరిస్థితుల్లో ఆరుతడి పంటలు తప్ప మిగతా పంటలు వేయొద్దని సూటిగా చెప్పింది. ఒక రోగికి భయంకరమైన రోగం సోకితే దాని గురించి చెప్పటం డాక్టర్ బాధ్యత దాన్ని దాచకూడదు. ప్రభుత్వం కూడా ఇదే చేసింది. అయితే ఇది రాజకీయ కోణాల్లో అందరి మనసుల్ని కలుషితం చేస్తోంది.

ఒకప్పుడు కరోనా పరిస్థితుల్లో ఒక రాష్ట్రాన్ని లేదా ఒక ప్రభుత్వాన్ని మాత్రమే ఎవరూ విమర్శించలేదు మరి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు.. దీనికి సమాధానం కేవలం రాజకీయ స్వలాభం కోసం మాత్రమే కాదా.. భూగర్భ జలాలు ఇంకిపోయాయి.. చెరువులు కుంటలు కబ్జా అయ్యాయి నాళాలు మాయమయ్యాయి.

వాటి మీద అక్రమ కట్టడాలు వెలిశాయి ఇవన్నీ ఇలాగే కొనసాగితే ఎల్ నినో కన్నా వెయ్యిరెట్లు కరువు రాష్ట్రం భవిష్యత్తులో ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ విషయాన్ని ముందే పసిగట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వజ్రాయుధాన్ని వాడింది. ఎన్నోళ్ల చెరువులు ఎన్నో కుంటలు ఎన్నో నాళాలు కబ్జాదారుల చెర నుండి విడిపించింది.. చెరువుల్ని రక్షించింది.. ఇప్పుడు ఇప్పటి శాస్త్ర చికిత్స రేపటి పచ్చదనానికి పచ్చబొట్టుగా మారుతుంది. ఇది ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా అక్షరాల నిజం. ఇది ప్రజల మీద ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి హైడ్రా గొప్ప నిదర్శనం.. ఎల్ నినో కరువు రక్కసి కోరలు చాచబోతోంది.. అయితే కేవలం దీనికి ప్రభుత్వం మాత్రమే బాధ్యత వహించాలా ..? లేదు కదా. ఇది అందరూ సమష్టిగా ఎదుర్కోవాల్సిన పరిస్థితి. . మనం జాగ్రత్తగా పరిశీలిస్తే రోడ్డుమీద ఒక పాల ట్యాంకర్ వెళ్తుంటే.. అందులోంచి ఒక్క చుక్క నేలకు రాలినట్టు మనకు కనిపించదు.. ఒక పెట్రోలు లేదా డీజిల్ ట్యాంకర్ వెళ్తూ కనిపిస్తుంది. అందులోంచి ఒక్క చుక్క కూడా నేలరాలినట్టు కనిపించదు, మరి వాటర్ ట్యాంకర్లు మాత్రమే ఎందుకు లీకేజ్ అవుతూ రోడ్డు మీద నీళ్లు వెదజల్లుతూ కనిపిస్తుంది.. ఇది అందరి నిర్లక్ష్యం. నీటిని మనం గౌరవించడం లేదు.. రోడ్డు పక్కన పంపులు నీళ్లు పోస్తూ ఉంటే చూస్తూ అది మన పని కాదు అని అనుకొని వెళ్తాము.. ఎందుకంటే మనం చాలా బిజీ కదా.. ఇంట్లో నీటిని ఇష్టారాజ్యంగా వాడుతాం ఎందుకంటే ఆ నీటికి మనం విలువ



ఇవ్వం. ఎందుకంటే మనం చాలా బిజీ కదా.. కార్లు వాహనాలు నీటి పైపులతో అతిగా శుభ్రం చేస్తూ మురిసిపోతాం. ఆ నీరు వృధాగా రోడ్లమీద ప్రవహిస్తుంది ఎందుకంటే మనం ఒక్కరిమే పొదుపు చేస్తే ఏం జరుగుతుంది

లే అన్న నిర్లక్ష్యం. కుటుంబాల్లో డబ్బులు వృధా చేయవు కానీ నీటిని వృధా చేస్తాం. నిర్లక్ష్యం నిర్లక్ష్యం నిర్లక్ష్యం. ప్రపంచంలో అన్నిటికన్నా పెద్ద శత్రువు ఈ నిర్లక్ష్యం . భూగర్భ జలాల మీద ఏ పౌరుడికి చిత్తశుద్ధి లేదు ఇంట్లో ఇంకుడు గుంతలు ఉండవు. స్విచ్ వేస్తే మోటారు నీళ్లు పోస్తుంది. ట్యాంక్ నిండిపోయి పొంగిపొర్లుతుంది . కరెంటు పొదుపు ఉండదు. ఎందుకంటే ఓటేశాం కదా ఇక చాలు అంతా ప్రభుత్వమే చూసుకుంటుంది అనుకుంటారు.

ప్రభుత్వం అంటే ఎవరు. మనం కాదా.. పాలితులు పాలకులు అంతా మనమే అనే సోయి ఎవరికి ఉంది. కరెంటు గురించి నీళ్ల గురించి మేధావుల్లా ప్రశ్నించే ముందు పౌరులుగా మన బాధ్యతగా తెలుసుకుందాం. ఒక్క నీటి చుక్క కూడా వృధా పోకుండా మన వంతు కృషిని మనం చేయాలి కదా.. సెల్ఫోన్ రీఛార్జ్ అయిపోగానే జీవితాలు స్తంభించిపోయినట్టు గుండెలు బాధపడుతూ సెల్ఫోన్ రీఛార్జ్ చేయిస్తాం. మరి భూగర్భ జలాలు నిండుకుంటే వాటిని రీఛార్జ్ చేయాలని ఎందుకు ఆలోచించవు ఇంకుడు గుంతల ద్వారా నీటిని కాపాడుకోవాలని భూమిని కూడా రీఛార్జ్ చేయాలని ఎందుకు ఆలోచించం. ఎందుకంటే నిర్లక్ష్యం మన నరాల నిండిపోయింది చదువుకున్నా చదువు లేకున్నా అందరికీ ఈ నిర్లక్ష్యం ఇటీవల కాలంలో ఎక్కువైతుంది. చీమ చిటుక్కు మన్నా సోషల్ మీడియాలో మైకుల ముందు గొంతు చించుకొని ప్రభుత్వాన్ని విమర్శిస్తాం. ప్రభుత్వం అంటే మనమే అని ముందుగా తెలుసుకుందాం. నీటిని గౌరవిద్దాం ఒక్క నీటిబొట్టును బంగారంలా భావిద్దాం. ఇల్లు కట్టే ముందు వాస్తు చూస్తాం. కానీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తున్నామా. లేదు కదా.. చెరువులు రక్షించేందుకు నీటిని కాపాడేందుకు భూగర్భ జలాలను నింపేందుకు హైడ్రా రంగంలోకి దిగితే దాన్ని విమర్శించారు. భూమిలోని భూమిని రీచార్జ్ చేసే అద్భుతమైన ఆలోచన హైడ్రా.. ఈ ప్రభుత్వం హైడ్రా ఆలోచనతో భూమిని భూగర్భ జలాలను గొప్పగా పరిరక్షిస్తుంది అని ఎందుకు తెలుసుకోలేరు. హైడ్రా అంటే ఈనాడు భూమిలో నాటిన జల విత్తనం లాంటిది.. రేపటి తరాలకు నిరులు కురిపిస్తుంది ఇలాంటి ఎల్ నినోలు వంద వచ్చినా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభావితం చేయకుండా. ముందుచూపుతో చేసిన గొప్ప పథకం హైడ్రా ఎల్ నినో ఏ ఒక్కరి సమస్య కాదు. అందరి సమస్య. ఇది ఎవరు సృష్టించలేదు ప్రకృతి వైపరీత్యం మాత్రమే.. దీన్ని అందరూ కలిసి ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. నీటిని గౌరవిద్దాం.

వృధా వాడకాన్ని తగ్గిద్దాం. ఇంకుడు గుంతలు ఇంటిముందు తప్పుకుందాం. లేకపోతే రేపటి తరాలకు మనం శూన్య హస్తాలే మిగిల్చి వెళ్తాం .. టెక్నాలజీ సృష్టించగలమేమో కానీ సహజ వనరులను సృష్టించలేము.. వాటిని కాపాడుకోవడమే మన కర్తవ్యం.. ఇది రైతుల సమస్య మాత్రమే కాదు... ప్రతి ఒక్కరి సమస్య .. విజ్ఞతగా ప్రవర్తిద్దాం నీటిని గౌరవిద్దాం.. లేకపోతే ఇలాంటి కరువులు భవిష్యత్తులో వెయ్యి రెట్లు చూడాల్సి వస్తుంది. సుజలాం సఫలం అన్న మాటను సదా స్మరిద్దాం.. చిన్నా పెద్దా అందరం నీటిని పొదుపు చేద్దాం.. ఒక దృఢ సంకల్పంతో ఈ కరువును ఎదుర్కొందాం.. ఇది ప్రకృతి వైపరీత్యం దీనికి విరుగుడు ప్రకృతిని గౌరవించి నీటిని పొదుపు చేయటం మాత్రమే ఇది ఒక హెచ్చరిక ఎల్ నినో ఒక హెచ్చరిక మాత్రమే.. భావితరాలకు మనం ఆదర్శంగా నిలుద్దాం.. సుజలాం-సుఫలాం అంటూ దృఢ సంకల్పంతోనే రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేద్దాం.



-డా॥వి. చంద్రకాంత్‌రెడ్డి
స్టేట్ కో-కన్వీనర్
కాంగ్రెస్ సోషల్ మీడియా కిసాన్ వింగ్

నేటినిజం
సాహితీ కెరటాలు
website:www.netinijam.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 గురువారం 12-11-2026

భూచక్రం
విష్ణుచక్రం
నరకుని వధ
సత్యభామ
తిప్పిన
ధర్మచక్రం
-బాలసుబ్రమణ్యం మోదుగ
గుంటూరు

కలలో
ఇలలో
ఆడపిల్లలు
జాగ్రత్త !
పడరాదు
ఎవరి వలలో
-విజయకుమారి ముదిగొండ
-విజయవాడ

డోగుతాయి
తూగుతాయి
మనిషిలో
పాపచింతన
ఉన్నన్నాళ్ళూ
అకృత్యాలు సాగుతాయి
-తిరుమల అముక్తమాల్యద,
చెన్నై

చిటుకులు
కిటుకులు
పూర్వాకాలంలో
వంటింటి చిట్కాలతో
వెళ్ళదీసేవారు
బ్రతుకులు
-హైమ. కందుకూరి
లండన్.

సప్త పదులు

ప్రక్రియా సృజనకర్త:
సుధామ
సెల్:9849297958

కానక
ఆనక
ఎందుకు
ఈ పోకిరి
వేషాలు
మానక!
-చెరుకుపల్లి
గాంగేయ శాస్త్రి,
రాజమండ్రి

తూనికలు
పూనికలు
మధ్యతరగతి
ఆనందపు
రహస్యం
తీసివేతలు కూడికలు
-ఫణీంద్ర విన్నకోట
హైదరాబాదు

అదిలించు
కదిలించు
చదువు
నేర్పుట వలన
అజ్ఞానం
వదిలించు!
డా.గన్నోజుశ్రీనివాసాచారి
మహబూబ్ నగర్

భక్తి
శక్తి
అందరికీ
పుట్టును
లేకుంటే-
ఎనలేని విరక్తి
-పడిగెల దేవిదాస్
నిర్మల్

వాణి
రాణి
ఎవరితో
మాట్లాడాలన్నా
ఉండాలి చేతిలో
చరవాణి
-అల్లంరాజు రాధాకుమార్
హైదరాబాద్

డాక్టర్ బండ సరోజనమ్మకు అక్షర నివాళి

సభకు సమన్వయకర్తగా మయూఖ పత్రిక ఎడిటర్ కొండపల్లి నీహారిణి వ్యవహరించారు. బహుళ – మయూఖ పత్రిక కలిసి డాక్టర్ బండ సరోజన స్మారక సంచికను వెలువరిస్తామని బహుళ పత్రిక ఎడిటర్ జ్వలిత ప్రకటించారు. సరోజనమ్మ గురించిన వివరాలతో వీడియోను విమెన్ టుడే యశోద ప్రదర్శించారు.

ప్రముఖ రచయిత్రి, విద్యావేత్త కీ.శే. డాక్టర్ బండ సరోజన గారి సంస్మరణ సభ నవంబర్ 4వ తేదీ సాయంత్రం రవీంద్ర భారతి మొదటి అంతస్తులోని కాన్ఫరెన్స్ హాల్లో మయూఖ, బహుళ పత్రిక, విమన్ టుడే సంయుక్తంగా నిర్వ హించారు, ఆమెతో అనుబంధం ఉన్న వారంతా వచ్చి ఆమె సేవలను స్మరించు కున్నారు.

ఈ కార్యక్రమానికి హాజరయిన తెలుగు అకాడమీ చైర్మెన్ ఆచార్య వెంకట నారాయణ మాట్లాడుతూ... బండ సరోజన **'జీవిత చరిత్రను'** తెలుగు అకాడమీ రాయించి ప్రచురిస్తుందని ప్రకటించారు. ఈ మహా మహిళ గురించి నవతరానికి తెలియజేయవలసిన వ్యక్తి. చదువు కోడానికి కూడా పరిమితులు వున్న ఆ రోజుల్లో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి, కేవలం ఉద్యోగ బాధ్యతతో కాకుండా తెలుగు కోసం తెలం గాణ భాష కోసం కృషి చేశారు బండ సరోజిని గారు. తెలంగాణ భాష కోసం, పాఠ్యపుస్తకాలకోసం, విద్యార్థుల కోసం, ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు నిర్మాణం కోసం ఆమె చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు.

ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... సరోజనమ్మ గారి అత్మకథ **'సరోజనం'** పేరుతో 2000 ఫిబ్రవరిలో ఆవిష్కరించారు. దానికి ముందు మాట నేనే రాశాను. దాదాపు 400 పేజీలు ఉన్న ఈ పుస్తకంలో తెలంగాణ చరిత్ర అంతా అం దులోనే ఉంది. నిజం చెప్పాలంటే ఇది ఒక విజ్ఞాన సర్వస్వం, జీవన విధానం. ఆమె తన ఆత్మ కథలో చెప్పని అంశం లేదు. గ్రామీ ణ వాతావరణం, పట్టణంలో ఉద్యోగం, ప్రభుత్వ పనితీరు, పాఠ్యపుస్తకాల్లో తెలుగు భాష ఆవిశ్యకత, ఇలా ఎన్నో అం శాలు ఆమె తన ఆత్మకథలో రాసుకున్నారు. అంతే కాదు ఆమె రాసిన **'ఇండియా కథలు – అమెరికా వెతలు', 'లచ్చమ్మ ముచ్చట్లు'** తదితర పుస్త కాలు ఆమె జీవన విధానానికి నిదర్శనం అన్నారు

తిరునగరి దేవకిదేవి మాట్లాడుతూ... పేరుకు తగట్టుగా ఆమె ఎట్లా ఎదిగింది అనేది మనకు అర్థం అవుతుంది. సరోజ అంటే పంకజం అని అర్థం. పంకజ అంటే బురద లో నుండి పైకి తేలిన కమలం అని అర్థం. ఆమె తన జీవితాన్ని అట్లానే చిత్రీకరిం చుకుంది. భూమిలో విత్తనం ఎలా ఎదుగు తుందో అట్లా తాను పద్మమై మన అందరి ముందు నిలబడింది. పద్మశాలి కుటుంబం లో పుట్టింది. మనం బతుకమ్మ పాటలలో **'ముసలిది వోడికింది ముత్యాల పోగు వయసుది వోడికింది వజ్రాల పోగు'** అని చెప్పి ఆ పోగు ఈ పోగు కలిపితే ఒక చీర అందంగా తయారైనట్లు మగ్గంలో వేసు కున్నట్టుగా సరోజిని తన జీవితాన్ని అం దంగా మలుచుకున్నారని అన్నారు.

బి.యస్.రాములు మాట్లాడుతూ... బండ సరోజినీ గారు 33 సంవత్సరాలుగా నాకు పరిచయం. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దగ్గర పరిచయమయ్యారు. ఆ తర్వాత వారు విద్యావేత్తగా ఎంత కృషి చేశారో తెలిసింది. సరోజిని గారితో నాకు వ్యక్తిగత పరిచయం ఉన్నది. బండ సరోజినీ గారితో పాటు నాకు బాగా జ్ఞాపకం వచ్చేది పి యశోదర రెడ్డి గారు ఇద్దరికీ ఏదో ఒక పోలిక ఉందని పిస్తుంది. పి యశోద రెడ్డి గారు అధికార భాష సంఘం. తెలుగు డిపార్ట్మెంట్లో పని చేశా రు తెలుగు కోసం తెలంగాణ భాష కోసం కృషి చేశారు. బండ సరోజిని గారు కూడా అలాగే తెలంగాణ భాష కోసం పాఠ్య పుస్తకా లకోసం విద్యార్థుల ముఖ్యంగా ఉ పాధ్యా యులు తీర్చిదిద్దడం పాఠ్యపుస్తకాలు నిర్మాణం కోసం ఆమె చేసిన కృషి అనన్య సామాన్యమై నదని అన్నారు.

ఆచార్య మనస చెన్నప్ప మాట్లాడుతూ... సరోజిని అమ్మ నన్ను తమ్ముడు అని ఎంతో ప్రేమగా పిలిచేవారు. ఆమె స్త్రీ పక్షపాతి . యశోదమ్మ మా ఊరు ముచ్చట్లు తెలంగాణ యాసలో రాస్తే సరోజనమ్మ **'లచ్చమ్మ ముచ్చట్లు'** వాడుక భాషలో రాశారు. ఆమె దాదాపు 45 తెలుగు వాచకాలు రూప శిల్పిగా ఉ న్నారు. ఆమె చేసిన సేవ భావితరాల వారికి మార్గదర్శకం కావాలి అని అన్నారు.

హైమావతి భీమన్న మాట్లాడుతూ... మేమిద్దరము స్నేహితులం, ఆత్మీయులం. 60 ఏళ్ల అనుబంధం మాది. మా స్నేహానికి షష్టిపూర్తి అయ్యింది. ఎన్నో రోజులు... ఎన్నో విషయాలు మేం మాట్లాడుకునే వాళ్ళం. తాను లేరు అన్న విషయాన్ని నమ్మలేకపోతున్నా... వేలాది మందిని విద్యార్థులను తీర్చిదిద్దిన మహనీయురాలు ఆమె.


కొండపల్లి నిహారిణి మాట్లాడుతూ... తెలుగు సాహిత్యలోకానికి సరోజనమ్మ మర ణం తీరని లోటు. ఎనిమిది పదుల వయసు లోనూ ఆమె తెలుగు పాఠ్యపుస్తకాల కోసం పరితపించారు. ఎన్నో పుస్తకాలతో పాటు తన ఆత్మకథ రచించిన ఆమె తెలం గాణ మహిళా చైతన్యం గురించి అద్భుతమైనటువంటి పుస్తకాన్ని ప్రచురించారు. ఆమె సేవలను సాహిత్య సేవలకు గుర్తుగా స్మారక సంచిక తేవడం బాధ్యతగా భావిస్తున్నాము. ఎవరె వరైతే వ్యాసాలు రాయదలుచుకున్నారో వారం తా ఆమె రాసిన పుస్తకాలు చదివి వ్యాసాలు రాయండి. ఎవరైతే రాయద లుచుకున్నారో వారు వెల్దండి శ్రీధర్ గారిని సంప్రదించాలి. సరోజనమ్మ గారు రాసిన పుస్తకాలు తీసుకొని చదివి మళ్లీ జాగ్రత్తగా అప్పచెప్తే మళ్లీ వేరొ కరు రాయడానికి వీలవుతుంది. అంతేకాదు అమ్మ రచనలు ఇంకా ఎక్కువ మందికి చేరడానికి అవకాశం ఉంటది. అందరి వ్యాసాలతో, సహకారంతో స్మారక సంచికను తీసుకువస్తాం అన్నారు.

తర్వాత అమెరికాలో ఉన్న సరోజనమ్మ కూతురు అపర్ణ అభిప్రాయాన్ని చదివారు.

మా అమ్మ మహోన్నత జీవితం మా అమ్మకు అసాధారణమైన జీవితాన్ని గడిపారు సేవ చేయటం నా అదృష్టం తరతరాలు విద్యను అందిస్తూ స్త్రీ గా గురువుగా చిరకాలం స్ఫూర్తినిచ్చే మహోన్నత వ్యక్తిత్వం వున్న వ్యక్తి మా అమ్మ. సేవ చేయడం నా జీవితంలో అత్యంత కష్టతరమైన బాధ్యత అయినప్పటికీ చిరునవ్వు చెదరకుండ చూసుకోవాలని నా కోరిక నా శక్తికి మించి ప్రయత్నించాను స్వతంత్ర వ్యక్తిత్వాన్ని జీవితానికి ఒక లక్ష్యం ఉండాలనే తపనను నాకు అందించి వెళ్ళారు. మరణానంతరం కూడా తన పార్థివ దేహాన్ని ప్రేయోగ శాలకుఇవ్వడం కూడ అమ్మ కోరిక అన్నారు.

యశోద మాట్లాడుతూ...మహిళల ఆత్మకథలు తప్పకుండా రావాలి. ఎందుకంటే ప్రతి మహిళ జీవితంలో ఎన్నో అనుభవాలు, భావితరాలు గుర్తుంచుకునేలా అందరూ కృషి చేయాలి. తెలుగు భాషా పరిరక్షణ కోసం కంకణం కట్టుకోవాలి.

జ్వలిత మాట్లాడుతూ... అమ్మతో పరి చయం చాలా ఆలస్యంగా జరిగింది. బండ సరోజ గారు ఒక విదుషీమణి అని నాకు తెలిసేప్పటికే చాలా సమయం గడిచిపో యింది. బహుజన బిడ్డవు బహుళ పత్రిక నడిపిస్తున్న దమ్మున్న బిడ్డవు రా అని కొనియా డారు అని చెప్పారు. మాతృక కథలన్నీ బాగా రాసావు బిడ్డా అని చాలా విపులంగా రాయ లేనని, దీవెనలు రాసి పంపారు. నేను దాన్ని టైప్ చేయకుండా స్క్రిప్ట్ అలాగే వేసాను. ఆమె మరెన్నో పోరాటాలు, సాధించిన విజయాలు ఉంటాయి. వాటిని అక్షరరూపంలో తీసుకు రావడం మనందరి బాధ్యత. ఈ విధంగా మహిళా సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ, వారి జీవితాలను భావితరాలకు పరిచయం చేసే ప్రయత్నంలో మనమంతా కలిసి పనిచేయాలి. ఆమెకు తెలుగు భాషపై ఉన్న మక్కువ ఎంతో అబ్బురంగా అనిపించేది.





సభలో ప్రసంగిస్తున్న జ్వలిత, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య మనస చెన్నప్ప.

బండ సరోజనమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జ్వలిత, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, కొండపల్లి నిహారిణి, అరుణ ధూళిపాళ, వెల్దండ శ్రీధర్, హైమావతి భీమన్న, డాక్టర్ అరుణ పరంధాములు, తిరునగరి దేవకిదేవి, రంగరాజు పద్మజ, దా॥ నన్నపురాజు విజయ. బి.యస్.రాములు.

వీలైనప్పుడల్లా ఫోన్ చేసి తెలుగు వాచకాల్లో ఉన్న పాఠాల గురించి, ఆ పాఠాలు విద్యా ర్థుల మనోవికాసానికి, విషయ పరిజ్ఞానానికి ఎంత వరకు ఉపయోగప డుతాయో చెప్పేవారు.

ఆమె సాహిత్య ప్రయాణం ఎంతో అభినందనీయం. ఆమె ఆలోచనలు ముందుకు తీసుకువెళ్లాలంటే ఒకరి రచనకు మరొకరు ప్రోత్సాహ మిస్తూ ముందుకు సాగాలి. ముఖ్యంగా మహిళల జీవిత చరిత్రలు, ఆత్మకథలు, వారి సామాజిక సేవలు వెలుగులోకి రావాలి అని అన్నారు.

డాక్టర్ అరుణ పరంధాములు మాట్లాడు తూ..తెలంగాణ వైభవం మహిళా చైతన్యం గురించి అద్భుతమైనటువంటి పుస్తకంలో **"తెలంగాణ ఉద్యమంలో మహిళలపాత్ర"** అనే వ్యాసం రాశాను. అప్పుడే నాకు మేడం తో పరిచయం . ఆ పుస్తకం ఆమె కే అంకితం ఇవ్వటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నా. ఈ పుస్తకంలోప్రతి కథ కు ఓ ప్రత్యేకత వున్నది అని గ్రహించి తెలుగులో అయితే ఒక్క మన రాష్ట్రానికి పరిమితం అవుతుందని భావించి నేను ఇంగ్లీషులోకి అనువదించడం జరిగింది. ఈ పుస్తకానికి ఉన్న ఆవశ్యకత ఏమిటంటే ఇందులో ఉన్న ప్రతి కథ ఒక విశిష్టతను సంతరించుకున్నదని అన్నారు.

రంగరాజు పద్మజ మాట్లాడుతూ... బండా సరోజన గారిది మా ఊరు పక్క ఊరే లద్దునూరు కావడంతో కాస్త ప్రాంతీయా భిమానంతో పాటు..శ్రీ బండా శ్రీ హరి గారు అడ్వకేట్ గా జనగామ వాస్తవ్యులే. మా వారు కూడా అడ్వకేట్ కావడం వల్లనేమో. రాకపో కలతో మైత్రి ఇంకా బలపడింది. సరోజన గారు బహుముఖ ప్రజ్ఞాశాలి అయినప్పటికీ, ఎదుటివారిలోని సృజనాత్మకతను మన స్ఫూర్తిగా అభినందించగలిగిన దొడ్డ మనసు, రస హృదయం ఉన్న మనిషి... అలా ఎదు టివారిని మెచ్చుకోవడం రచనా రంగంలో తక్కువే... కానీ ఆమె మాత్రం ఎదుటి వారి ప్రతిభ మనస్ఫూర్తిగా మెచ్చుకునే వారు. అటువంటి సహృదయ దివంగతురాలవ్వడం చాలా బాధాకరం.

ధూళిపాళ అరుణ మాట్లాడుతూ.."**తెలం గాణ వైభవం- మహిళా చైతన్యం"** గ్రంథం కోసం ఫోన్ చేసి నన్ను ఒక వ్యాసం రాయ మని సరోజన గారు అడిగినప్పుడు **"ఏ అంశం రాయాలో మీరే చెప్పండి అమ్మా"** అన్నాను. **"ఏదో ఎందుకురా! మీ అబ్బాయి చేసే ఆలయం గురించి రాయ"** మన్నారు. బి. ఎన్. శాస్త్రి గారి సంకల్పంతో స్థాపించబడి, ఆచార్య సాగి కమలాకరశర్మ గారి ఆధ్వర్యంలో నడుస్తున్న వలిగొండ "శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం" అది.

వ్యాసం రాసి పంపగానే చదివి, చాలా బాగా రాశావని అమ్మ ప్రశంసించారు. అప్పటినుండి సాన్నిహిత్యం ఏర్పడిందని అన్నారు.

డా. నన్నపురాజు విజయ మాట్లాడుతూ.. సరోజా బండ 1941 ఏప్రిల్ 3 న సిద్ధిపేట జిల్లాలోని పాత వరంగల్ జిల్లా మారుమూల గ్రామమైన లద్నూర్ లో మల్లయ్య, అంబమ్మ దంపతులకు సరోజన జన్మించారు.

వద్మశాలి కుటుంబ శోభితగా ఉ పాధ్యాయినిగా 1963లో ప్రవేషించి తన విద్యను పెంపొం దించుకొనే ఆకాంక్షతో పదవ తరగతి పూర్తి చేసి తదనంతరం బి. ఏ. బీ. ఈ డి. పూర్తి చేశారు.

ఎం. ఏ. తెలుగు పట్టా పొంది ఎం. ఇ డి పూర్తి చేసారు. తదుపరి రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి పాఠ్య పుస్తకాలకు రూపకలనకు 45 నోచుకొన్నాయి. రాష్ట్ర ఉ న్నత విద్యా అధ్యయన సంస్థలో ప్రోఫెసర్గా ఎదిగి ఎంతో మందిని ఉపాధ్యాయులుగా, తెలుగు పండితులుగా ప్రతిభావంతులుగా తీర్చిదిద్దారు. విద్యార్థుల జీవితంలో వెలు గులు నింపారు. పాఠ్యపుస్తకాలకు సంపా దకులుగా గిరిజన పాఠ్య పుస్తకాలకు గొండి భాషను సవర భాషలో రచించిన విద్యా కుసుమం సరోజన. దూర విద్యలో తెలుగు బోధనా పద్ధతుల రచనలో తెలుగు అకాడ మిలో తెలుగు బోధనా పద్ధతుల రచనలో పాల్గొని పదవ తరగతి విశ్వ మాత ధెరిసా ఉ పవాచకానికి సం పాదకురాలుగా పనిచేశారు. అనేక సాహిత్య ఆణిముత్యాలను సమాజం కోసం వెలువరించిన విదుషీమణి సరోజన గారు బర్రె ంక చెట్టు ఒక యాది కథలు,ఎర్ర మందారం, అక్షర రూపాలు, సప్తస్వరాలు, ఒక పూవు పూసిం ది. కవితా సంపుటాలు, సరోజం ఆత్మకథ, వాచకాలు మన వారసత్వ సంపద, ఇండియా కథలు అమెరికా వెతలు అనేక వున్నకాలను వెలువరించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. అక్టోబర్ 22వ తేది నుండి ఆకాశంలో ధృవతారగా వెలుగొందుతున్న డా. బండ సరోజన అన్నారు.

లచ్చయ్య మాట్లాడుతూ... స్నేహంగా మారిన మా పరిచ యంలో ఆత్మీయత పెరిగింది. చివరకు మా పరిచయం కేవలం సాహిత్యానికే పరిమితం కాకుండా కుటుంబ పరిచయం వరకు వెళ్లింది.

వెల్దండ శ్రీధర్ మాట్లాడుతూ... సరోజ నమ్మ గారి శిష్యుడు తమ గురువు గారి గురించి చాల గొప్పగా చెప్పారు. తెలంగాణ మహిళగా అంతర్జాతీయ పాఠ్యపుస్తకాలపై ప్రత్యేకమైన శిక్షణ ఆ కాలంలోనే శిక్ష పొందారు. అని కొనియాడారు.

నాంపల్లి సుజాత మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో నేను మొదట ఉపాధ్యా యినిగా అపాయింట్ అయిన బడిలో పసి వాడి నోట విన్న వీరి బాల గేయం **"టక్కరి నక్క ఎక్కడ / అదిగో అదిగో అక్కడ /పొదల మాటున దాక్కుంది / నక్కి నక్కి చూస్తోంది "** అక్షరాలు నేర్వని పిల్లల్ని సైతం ఆకట్టుకునే పాట తీరు గుర్తు చేసుకున్నారు..

మాణిక్ మాట్లాడుతూ..ఒక ఉపాధ్యాయు రాలిగా ఆమె కలిగిన అనుభవం, శిష్యులపై చూపిన క్రమశిక్షణ, ఆ శిష్యులు జీవితంలో ఎదిగి తిరిగి మేడం దగ్గరకు రావడం వంటి ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయి.

'నా ప్రియ శిష్యుడు – నా గర్వకారణం' అనడం. తను చదువు చెప్పిన రోజుల్లో విద్యార్థులు తప్పు చేస్తే గట్టిగా మందలించేది.

కొన్నిసార్లు శిక్షించేది కూడా. అప్పుడు వాళ్లకు ఆమె మీద కోపం వచ్చి ఉండవచ్చు. కానీ వాళ్లు జీవితం లో మంచి స్థాయికి ఎదగాలన్నదే ఆమె తపన.

– జ్వలిత
-యశోద
-అరుణ పరంధాములు





రివర్స్ గేర్

మిస్టర్ క్లీన్ ఎంటర్ అయ్యాడు. మమ్మల్ని చూస్తూ అన్నాడు..

"ఏంటి రా అలా చూస్తున్నారు? ఎం టర్ ది డ్రాగన్ లో విలన్స్ ఎంట్రీని చూస్తున్నట్లుగా. వాట్ హాపెండ్?"

"గురూజీ – నిన్ననే ఇక్కడ పెద్ద గొడవ జరిగింది. చర్చా వేదికని నిర్వహించారు. మేం మిమ్మల్ని మిస్టర్ క్లీన్ అంటున్నామని, దానికి మీకున్న అర్హత, సోర్స్, సాక్ష్యాలు ఏమిటని నిలదీశారు. మొదట మా మీద దాడి చేస్తారనుకున్నాం" అంటోంది అన్య.

"బ్రీఫ్‌గా విషయం చెప్పటం నేర్చుకో అన్యా" అన్నాడు క్లీన్.

"మేం వారిని క్లీన్ అనటానికి రీజన్ 'ఎవర్ షేవ్‌డ్' అని చెప్పాం. ఇప్పుడు వాళ్ళు మన దగ్గరికి వస్తే మీ అవతారం చూసి ఎవర్ షేవ్‌డ్ కాదు నెవర్ షేవ్‌డ్ అంటారు. మీరు అలా గడ్డం పెంచటం ఏంటి మిస్టర్ గెడ్డం" అన్నాడు విదు.

"అలా ఎందుకు అన్నార్రా. నేను ఈ చెంపను షేవ్ చేసి, ఆ చెంపకు మారి గీకటం మొదలుపెడితే మొదటి చెంప మీద మొలుస్తున్నాయి వెంట్రుకలు. అంటే ఇరవై నాలుగు గంటలూ షేవింగ్ చేస్తూ కూర్చో వాలా? అయినా వచ్చిన వాళ్ళు ఎవర్రా. కల్చర్ లెస్ బ్రూట్స్. వాళ్ళకి – మీకూ తెలుసా? వయసు పెరిగాక బుద్ధి ఎదుగు తుందో లేదో తెలియదు గాని వెంట్రుకలే చకచకా ఎదుగుతాయి. ఇప్పుడు నాకు అర్థం అయింది – మీరు వారి బారి నుండి బయటపడటానికి మంచి కథ అల్లారు."

నేను అన్య కేసి చూశాను.

"అయినా దాడీవాలాల్లో మిస్టర్ క్లీన్ లు ఉండరా. అనలు 'క్లీన్' అంటే అర్థం తెలుసా?"

"ఎవరికి మాకా?" అన్నాడు విదు.

"మీకు, అడిగిన వాళ్ళకి. అయినా నన్ను క్లీన్ అనమని మీకు చెప్పానా?"

"మిమ్మల్ని మీరు క్లీన్ అని పిలిపిం చుకుంటున్నారని వారి ఆరోపణ" అంది అన్య.

"ఇప్పుడు నాకు అర్థం అయిందిరా. నిందాస్తుతి అని ఒకటి ఉంది. అది భక్తులు కావచ్చు. అభిమానులు కావచ్చు.

వారు అడిగిన కోరికలు తీరనప్పుడు, తమ ఆలోచనలకు తగ్గరీతిలో ఉండనప్పుడు, అందుకు కారణం వారికి తెలియనప్పుడు, అంతకుముందు వారు చేసిన పనులను మరచిపోలేనప్పుడు నిందలు వేస్తుంటారు. కానీ అందులో స్తుతి ఉంటుంది. అంటే లోతులకు వెళ్ళాలి. ఇప్పుడు మీరు దాన్ని రివర్స్ చేశారు" అన్నాడు క్లీన్.

"అదేంటి?"

"స్తుతీ నింద! అనగా మీరు ఎదుటివారిని స్తుతిస్తున్నట్లు ఉంటుంది. లోపలకు వెళ్ళి తరచి చూస్తే అందులో నింద ఉంటుంది" అని అన్యని చూసి?

"అదోలా ఫేస్ పెట్టావు అన్యా. 'స్తుతీ నింద' అన్న పదంలో వ్యాకరణం ఉందా అని థింక్ చేస్తున్నట్లున్నావు. నీకు తెలుసో లేదో, గమనించావో లేదో, చమత్కారానికి వ్యాకరణానికి బొత్తిగా పొత్తు కుదరదు. నీ పదములు చాలును రామా అంటూ కీర్తిస్తారు. పదములు విరిచిన చాలు అంటారు హాస్య సృష్టికర్తలు. అసలు పదాలను వికృతం చేయటంలో హాస్యం ఉద్భవిస్తుంది. ఇప్పుడు మహా హాస్య చక్రవర్తులను ఎవర్నయినా చూడండి. వారంతా పదము లను విరిచినవారే – అటూ ఇటూ సర్దినవారే. ఇంగ్లీష్ లో కొన్ని అక్షరాలు, పదాల్లో దాగుంటాయి. వాటిని సైలెంట్ లెటర్స్ అంటారు. వాల్క్ అనరు. టాల్క్ అనరు. వాక్, టాక్ అంటారు" అని చెలరేగిపోతుంటే...

"బ్రీఫ్‌గా విషయం చెప్పటం సీనియర్లు కూడా నేర్చుకోవాలి" అన్నాడు విదు.

"అరేయ్ విదూ – మీ రేంజ్ ని బట్టి బ్రీఫ్ లార్జా అని ఉంటుంది. జస్ట్ షటప్. ఆరోపణలు వచ్చింది నా మీద. నేను ఇప్పుడు అడుగుతున్నాను. క్లీన్ షేవ్ చేసుకుంటానని నన్ను క్లీన్ అన్నారా.. అలా ఎన్నిసార్లు చూసారు నన్ను. ఈ లోకంలో డెయిలీ క్లీన్ చేసుకునే మనిషి ఒకరయినా ఉ ంటారా.. వాళ్ళకి రోగం రాదా.. బద్ధకం ఉ ండదా.. వారానికి ఓసారి లేదా రెండు మూడు రోజులు ఉపవాసం ఉంటార్రా. అలాంటిది గడ్డాలకు – మీసాలకు నో షేవింగ్ హాలీడే ఉండదా?"

"ఉంటుంది గురూజీ. మనుషులు తమ కోరికలు తీరటానికి మొక్కుకుంటారు. అది తీరేవరకూ గడ్డాలు – తల నీలాలు పెంచుకుంటారు. అలాగే గడ్డం ఫ్యాషన్ అనుకుంటారు. అలా పెంచుతుంటారు. అయినా ట్రిమ్ చేస్తారు. ఇంకొం దరు పనుల్లో పడి షేవింగ్ చేసే సమయాన్ని కూడా వదులుకు ంటారు. ఇంకో రకంగా చెప్పాలంటే గడ్డాలు, మీసాలు, మగవారు జుత్తు పెంచి జడలు వేసుకోవటాలు – వీటిని బట్టి ఆ మనుషుల క్యారెక్టర్ చెప్పవచ్చు.

మేధావితనాన్ని, ఫ్యాషన్ ని, పేసన్ ని, భవిష్యత్తుని సవాలక్ష వాటిని చెప్పవచ్చు. ఇలాంటి అవకాశం మగవారికే ఉంటుంది. అందుకని ఈ చర్చను ఇక్కడ ఆపటం మంచిది" అన్నాను.

"అయ్యా – మిమ్మల్ని మిస్టర్ క్లీన్ అనటంలో అప్పటికప్పుడు వచ్చిన సమాధానం అది. ఒప్పుకుంటున్నాం.

ఇందులో స్తుతి మాత్రమే ఉంది, నింద లేదు. ఎందుకంటే మీరు రాజకీయాల్లో లేరు. ప్రభుత్వ ఉద్యోగాలు చేయలేదు.

అలాగే మీరు వ్యాపారాలు, కాంట్రా క్టులు, చేయలేదు. మీకు మీ తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన గృహములు, పంట పొలాలు ఉన్నాయి. మీరు వ్యవసా యం చేయరు. కౌలుకిస్తారు. మీరు కేవలం సాహిత్య, సాంస్కృతిక రంగాలకు పరిమితం అయ్యారు. కనుక మిమ్మల్ని క్లీన్ అని పిలుచుకుంటాం. మా వివరణ వినేంత ఓపిక వారికి లేదు కాబట్టి, మా ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఫైనల్ గా మీలాంటి మిస్టర్ క్లీన్ లు ఈనాటి అవసరం అని మిమ్మల్నీ, మమ్మల్నీ ప్రశంసించి వెళ్ళారు. ఇదీ విషయం" అంది అన్య.

గురూజీ కొద్ది క్షణాలు మౌనంగా ఉ ండిపోయారు.

"ఇప్పుడు హృదయం విప్పి మాట్లాడుతున్నాను పిల్లలూ? ఈ లోకంలో మిస్టర్ క్లీన్ లూ, మిసెస్ క్లీన్ లు అంటూ ఎవరూ ఉండరు. ఇది మాత్రమే వాస్తవం. ఎవరి రేంజ్ లో వారు తమ చేతులకు, మనసులకు బురద అంటించుకుంటారు. అలాంటి వ్యవస్థలో మనం ఉన్నాం. అందుకే ఇక్కడ ఉత్తములు – అధములు – నీచులు అని విభాగాలు ఉన్నాయి. ప్రజలందరూ ఈ మురికికి అలవాటు పడిపోయారు. వారు స్వయంగా అందులో కూరుకుపోయారు. ఎవరూ ఎవరినీ ప్రశ్నించే అర్హతను పొందలేకపోతున్నారు. మనమే ఓటును అమ్ముకుంటాం.

లంచాలు ఇస్తాం. పుచ్చుకుంటాం. కనీసం ఓటు హక్కుని ఉపయోగించుకో. అసలు మాకు కొన్ని ఉచితాలు ఎందుకు ఇస్తున్నారని అడగం. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు బాకీలు ఎందుకు రద్దు చేస్తున్నారు అని రోడ్ల మీదకు రాలేం. ఎవరి బిజీ వారిది. ఇప్పుడు ప్రపంచం రివర్స్ గేర్ లో నడుస్తోంది. పిల్లలూ – మనకు వచ్చే బిరుదులూ, ప్రశంసలూ, మనం బతికే బతుకు, మనం చెప్పే భావాలు ఏవీ పూర్తిగా వాస్తవం కాదు. అది మరో వ్యవస్థంటూ వస్తే, గీస్తే అప్పుడే సాధ్యం" అని ముక్తాయించారు గురూజీ. విరామం మాత్రమే – ఇంకా ఉంది!

మిస్టర్ క్లీన్ ఎంటర్ అయ్యాడు. మమ్మల్ని చూస్తూ అన్నాడు.. "ఏంటి రా అలా చూస్తున్నారు? ఎం టర్ ది డ్రాగన్ లో విలన్స్ ఎంట్రీని చూస్తున్నట్లుగా. వాట్ హాపెండ్?" "గురూజీ – నిన్ననే ఇక్కడ పెద్ద గొడవ జరిగింది. చర్చా వేదికని నిర్వహించారు. మేం మిమ్మల్ని మిస్టర్ క్లీన్ అంటున్నామని, దానికి మీకున్న అర్హత, సోర్స్, సాక్ష్యాలు ఏమిటని నిలదీశారు. మొదట మా మీద దాడి చేస్తారనుకున్నాం" అంటోంది అన్య.



– పి.చంద్రశేఖర అజాద్
92465 73575

బాల తారలు-ప్రతిభా కేతనాలు

-ఘాలి లలిత ప్రవల్లిక
అక్షరయాన్ బాల బాలికల విభాగాధిపతి,
సెల్:9603274351

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రతి సంవత్సరం సాహిత్య రంగంలో కృషి చేసిన బాలబాలికలకు అక్షర యాన్ ప్రతిభా పురస్కారాలు ఇస్తూ వచ్చాము. ఈ సంవత్సరం వివిధ రంగాల్లో కృషి చేసిన బాలబాలికలకు పురస్కారాలు ప్రదానం చేస్తున్నాము.

2019లో మొదలైన అక్షరయాన్ మహిళా రచయిత్రుల సమూహం, అయినంపూడి శ్రీలక్ష్మి గారి ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి పొంది ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది.

మహిళల లోనే కాదు... పిల్లలలో కూడా సాహిత్యం పట్ల మక్కువ ఏర్పడాలని, రచనా వ్యాసంగాల పట్ల పట్టు సాధించాలి అని సంకల్పించాము. దాని ఫలితంగా...

11-7-2020న బాలికల విభాగాన్ని ప్రారంభించాము. బాలురు కూడా ఉంటే బాగుంటుందని తలచి, డిసెంబర్ 18, 2020 వ సంవత్సరంలో... బాలురకు విడివిడిగా సమూహాలను ఏర్పాటు చేశాం. పిల్లల లోని నైపుణ్యాలు గుర్తించి, అక్షరయాన్ బ్రాండ్ అంబాసిడర్లుగా రాచూరి శ్రీ చందన, కృత్తివెంటి హేమలత లను ఎంపిక చేసుకున్నాము.

పిల్లలకు కథలు, కవితలు రాయడంలో మెళకువలను చొక్కాపు వెంకట రమణ గారు, మోటివేషనల్ స్పీకర్ లావణ్య గారి బృందం అన్లైన్ లో నాలుగు వారాలపాటు శిక్షణను అందించారు. జూమ్ లో జాయిన్ అయి... అప్పటికప్పుడు గొలుసు కథ లాగా మీటింగ్ అటెండ్ అయిన పిల్లలందరూ కలిసి చెప్పారు. దండెం రాజు రామశర్మ గారిచే గజల్స్ రాయడం ఎలాగో నేర్పించాము. అలా పిల్లలు **'నల్ల హంస'** అనే గొలుసు నవల రాసారు.

బతుకమ్మ, కరోనా, బాలల దినోత్సవం లాంటి అంశాలపై కవితలు, వ్యాసాల పోటీలు నిర్వహించి బహుమతులను ఇచ్చాము.

సినారె, దాశరథి గార్ల జయంతి సందర్భంగా సాహితీ సప్తాహాలు నిర్వహించి, అందులో పిల్లలకు పాటలు, వక్తృత్వం, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించాము.

జూమ్ మీటింగుల్లో కవి సమ్మేళనం నిర్వహించాము.

అక్షరయాన్ బాలబాలికలు సేవ సాహితీ సప్తాహంలో పాల్గొన్నారు.

వివిధ పత్రికల్లో వీరు రాసిన కవితలు ప్రచురితమయినాయి.

సరళ వచన శతకాలు 15 మంది దాకా పిల్లలు రాసారు. అదిలాబాద్ జిల్లా లోని పిల్లలు...అక్షరయాన్ ప్రచురించిన పుస్తకాలపై రివ్యూలు రాసారు. అదిలాబాద్ జిల్లా బాలలు రాసిన కవితల్ని పుస్తకంగా ముద్రించాము.

పుస్తకాలు ముద్రించి ప్రతిభ కనబరిచిన బాల, బాలికలకు, యువతులకు... వారి ప్రతిభను గుర్తించి ప్రతి సంవత్సరం నగదు అవార్డ్స్ ని అందిస్తున్నాం. దీనికి బతుకమ్మ ఫౌండేషన్, శ్రీ ఫౌండేషన్, ఉరిమెళ్ళ ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం చేస్తూ వచ్చారు.

ఈ సంవత్సరం అక్షర యాన్, అభిజ్ఞ భారత్, కోడూరు లీలావతి దేవి, పద్మిని మెమోరియల్ ఫౌండేషన్ వార్ల సహకారంతో వివిధ రంగాల్లో కృషి చేసిన 10 మంది బాలబాలికలకు పురస్కారంతో పాటు క్యాష్ అవార్డు కూడా ఇస్తున్నాం.

ఇలా ఇప్పటివరకు పిల్లల తో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాము. ఇకముందు కూడా నిర్వహిస్తాం.

ముస్ముందు పద్యాలు, గజల్స్, కవితలు, కథలు, నవలలు రాయడంలో తగు శిక్షణను ఇప్పిస్తాము. పిల్లలు రాసిన వాటిని పత్రికలకు పంపిస్తాం. మంచి రచనలు చేసే వారిని ప్రోత్సహిస్తాం.

ఇలా ప్రతి సంవత్సరం అవార్డ్స్ ఇస్తూ ఉంటాం. పిల్లల లో ఉన్న టాలెంట్ వెలికితీ యటానికి...అన్ని విధాల మా పంతు కృషి మేం చేస్తాం.

బాలలలోని సృజనాత్మకతను వెలికితీసే క్రమంలో... ఈ విభాగాన్ని నాకు కేటాయించారు. ఘాలి లలిత మాత్రమే చెయ్యగలదు అంటూ నాపై నమ్మకం ఉంచారు అయినంపూడి శ్రీలక్ష్మి గారు.

మాకు ప్రవీణ్ శర్మగారు, గరిపెల్ల అశోక్ గారు, ఉరిమళ్ల సునంద గారు, బండారు జయశ్రీ గారు, సుజాత శేఖర్ గారు, అచ్యుతుని రాజేశ్వరిగారు, కందేపి రాణి ప్రసాద్‌గారు, విశ్వేక గారు, ములుగు లక్ష్మీ మైథిలి గారు, సమ్మెట విజయ గార్లు సహకరించారు.

వీరందరికీ అక్షరయాన్ బాలబాలికల తరుపున కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాము.

ఎప్పుడూ వీరి సహకారం ఉండాలని ఆశిస్తూ...

నాకు ఈ అవకాశాన్ని కల్పించిన అయినంపూడి శ్రీలక్ష్మి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈ సంవత్సరం బాల బాలికల పురస్కారాలకు మాకు వచ్చిన ఎంట్రీల ఆధారంగా ఎంపికైన విద్యార్థిని విద్యార్థుల, వారి పరిచయాలు:

ముందుగా సాహస బాలిక పురస్కారానికి - ఒక ప్రేమోన్మాది బారి నుంచి మిత్రురాలిని కాపాడే ప్రయత్నంలో ప్రాణాలకు తెగించి పోరాడి గాయపడిన లక్ష్మికి సాహస బాలిక పురస్కారంతోపాటు రూ. 5116/- నగదుని వారి కుటుంబ సభ్యులకు పంపిస్తున్నాము. పాప భద్రత దృష్ట్యా పాప వివరాలు గోప్యంగా ఉంచబడుతున్నాయి.

ఈ సంవత్సరం బాల బాలికల పురస్కారాలకు మాకు వచ్చిన ఎంట్రీల ఆధారంగా ఎంపికైన విద్యార్థిని విద్యార్థుల.

1. లక్ష్మి (సాహస బాలిక పురస్కారం)
2. లంకెల గోకులచంద్ర - (వాద్యసంగీతం) హైదరాబాద్
3. ఎన్. సాయి రాహుల్
   గ్రాప్లింగ్ , గురు దత్త పాఠశాల
   హైదరాబాద్
4. హర్షవర్ధన్ గ్రాప్లింగ్
   గురుదత్తపాఠశాల , హైదరాబాద్
5. కోడూరు శ్రీకృష్ణ కౌశల్ (నటన)హైదరాబాద్
6. దండబోయిన అమోఘకృతి(వ్యాఖ్యాన రంగం)హైదరాబాద్
7. జాహ్నవి బైరూ, హైదరాబాద్.
8. పర్సకుర్మ రిషిక(పద్య కవయిత్రి) సిరిసిల్ల
9. సాగర్ల శ్రీవర్ధన్ (కథా రచయిత) నల్లగొండ
10. ఇంగువ కామేశ్వరి (పద్య ధారణ) హైదరాబాద్

బాల పురస్కార గ్రహీతలు

1. లక్ష్మి (సాహస బాలిక పురస్కారం)

ఒక ప్రేమోన్మాది భారి నుంచి మిత్రురా లిని కాపాడే ప్రయత్నం లో ప్రాణాలకు తెగించి పోరాడి గాయపడిన లక్ష్మికి సాహస బాలిక పురస్కారంతో పాటు నగదుని వారి కుటుంబ సభ్యులకు పంపిస్తున్నాము.

పాప భద్రత దృష్ట్యా పాప వివరాలు గోప్యంగా ఉంచబడుతున్నాయి.

2. లంకెల గోకుల చంద్ర



లంకెల గోకుల్ చంద్ర అనే 11 ఏళ్ళ ఈ బాలుడు శాస్త్రీయ కళాకారుడు. మృదంగం, కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం, నట్టువాంగం, యోగా, వెస్టర్న్ ఎకౌస్టిక్ గిటార్ లో శిక్షణ పొందుతున్నాడు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ నిర్వహించిన జాతీయ స్థాయి "సృజనోత్సవ్ -2026" పోటీలో మృదంగం జూనియర్ (10-12) విభాగం లో మొదటి బహుమతి సాధించాడు.

కళ్యాణ శ్రీనివాసం, నాగార్జున సాగరం, గోదా కళ్యాణం, వంటి పలు ప్రసిద్ధ నృత్య రూపకాలలో ప్రమథ గణాలు, గరుడ, గొల్లవాడు, గజేంద్రుడు, పండితుడు వంటి పౌరాణిక పాత్రలను రవీంద్ర భారతి, ఎన్టీఆర్ కళాపరిషత్ వంటి వేదికల పై ప్రదర్శించాడు.

ట్రినిటీ కాలేజీ అఫ్ లండన్ వారి ఎకౌస్టిక్ గిటార్ విభాగం లో ఐదు గ్రేడ్ లను ను 90% మార్కుల తో పూర్తిచేసాడు.

4 ఏళ్ళ ప్రాయం లో పీరియాడిక్ టేబుల్ అఫ్ ఎలెమెంట్స్ ను అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ గణతంత్ర దినోత్సవ వేడుకలో అప్పగించి అందరినీ ఆకట్టు కున్నాడు.

3. ఎన్. సాయి రాహుల్ (గ్రాప్లింగ్)



ఎన్. సాయి రాహుల్ వయస్సు 15 సంవత్సరాలు. తండ్రి ఎన్. రామకృష్ణ, తల్లి ఎన్. స్వర్ణలత.

సాయి రాహుల్ గత 2.6 సంవత్సరాలుగా పవర్ జోన్ శాంక్చురీ అకాడమీలో ఓఓం మరియు కరాటే క్రీడల్లో శిక్షణ పొందుతున్నాడు. కోచ్‌లు పి. మల్లేష్, శ్రీనివాస్ యాదవ్, అరుణ్ కుమార్, కార్తీక్ యాదవ్ గార్ల మార్గదర్శకత్వంలో క్రమశిక్షణ తో, పట్టుదలతో సాధన చేస్తున్నాడు.

సాధించిన విజయాలు - జాతీయ స్థాయి:

గ్రాప్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (GFI) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో:

-18వ జాతీయ గ్రాప్లింగ్ ఛాంపియన్‌షిప్-2025

-గ్రాప్లింగ్‌లో కాంస్య పతకం (Bronze Medal)

-19వ జాతీయ గ్రాప్లింగ్ ఛాంపియన్‌షిప్ - 2026

-గ్రాప్లింగ్ లో రజత పతకం (Silver Medal)

-MMA లో కాంస్య పతకం (Bronze Medal)

చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు సాధించిన సాయి రాహు ల్, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతు న్నాడు.

అతని కృషి, క్రమశిక్షణ, జాతీయ స్థాయి విజయాలు పురస్కారానికి అర్హమైనవి.

4. టి. హర్షవర్ధన్ (గ్రాప్లింగ్)

టి. హర్ష వర్ధన్ 10వ తరగతి విద్యార్థి.



తండ్రి టి. కుమార్, తల్లి టి. రమ్య. తమ్ముడు టి. రాకేష్.

చిన్న వయసు నుండే క్రీడల పట్ల ఎంతో ఆసక్తి, అంకితభావం కలిగిన హర్ష వర్ధన్, ముఖ్యంగా (మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్), కిక్ బాక్సింగ్, గ్రాప్లింగ్ క్రీడల్లో శిక్షణ పొందుతున్నాడు. పవర్ జోన్ శాంక్చురీ అకాడమీలో కోచ్‌లు మల్లేష్ సర్, హరీష్ సర్, శ్రీనివాస్ సర్ గారి మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో సాధన చేస్తున్నాడు.

సాధించిన విజయాలు:

-తొలి కిక్‌బాక్సింగ్ పోటీలోనే బంగారు పతకం సాధించాడు.

-రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ ఛాంపి యన్‌షిప్‌లో బంగారు పతకం గెలుచుకు న్నాడు.

-ఈ ప్రతిభతో జాతీయ గ్రాప్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యాడు.

-హరిద్వార్, ఉత్తరాఖండ్‌లో జరగనున్న జాతీయ మల్లయుద్ధ (MMA) ఛాంపియన్‌షిప్‌కు కూడా ఎంపికయ్యాడు.

చదువుతో పాటు క్రీడలను సమతుల్యంగా కొనసాగిస్తూ, కష్టపడి సాధన చేస్తున్న హర్ష వర్ధన్, జాతీయ స్థాయిలో తెలంగాణకు బం గారు పతకాలు సాధించి, రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలనే లక్ష్యంతో ముం దుకు సాగుతున్నాడు.


అతని ఈ కృషి, క్రమశిక్షణ, విజయాలు పురస్కారానికి ఎంతో అర్హమైనవి.

5. దండ బోయిన అమోఘ కృతి

(వ్యాఖ్యానరంగం)

దండబోయిన అమోఘ కృతి- అమెరికాలో జన్మించింది (10 సంవత్సరాలు అక్కడ నివసించింది)

- వయస్సు - 14 సంవత్సరాలు
- 9వ తరగతి చదువుతోంది
- తరగతిలో అకడమిక్స్ లో టాపర్×
- స్కూల్లో హౌస్ కెప్టెన్
- చిన్నతనంలో రాసిన కవితలు, కథలన్నీ booksbyamogha.blogspot.com* లో ప్రచురించబడ్డాయి
- ఇటీవల ఆమె కథలు Amogha's



Musings పేరుతో పుస్తకంగా ప్రచురించబడి అమెజాన్ లో అందుబాటులో ఉన్నాయి

- టైక్వాండో రెడ్ బెల్ట్ హోల్డర్, 6 సంవత్సరాలు శిక్షణ పొందింది
- కర్ణాటక సంగీతం- 4 సంవత్సరాలు నేర్చుకుంది
- స్కూల్లో అనేక కార్యక్రమాలకు యాంకర్ గా వ్యవహరించి, నిర్వహించింది

6.కోడూరు శ్రీకృష్ణ కౌసల్

శ్రీ వెంకట సత్య శ్రీకాంత్, శ్రీమతి లాలిత్య దంపతుల కుమారుడు.నాలుగేళ్ల వయసు నుండే వేదికపై ప్రదర్శనలు ఇస్తూ ప్రతిభ చాటుతున్న బాల కళాకారుడు.శ్రీ వాగ్దేవి కళాపీఠం వారి టోరి (తెలుగు వన్) రేడియో 'శిలాక్షరాలు' కార్యక్రమంలో వలు నాటకాలలో నటించి శ్రోతల మన్ననలు పొందాడు.తక్షశిల, ఈ ప్రయాణం ఎందాకో, నేనుసైతం తెలుగు భాషకు (1, 2 భాగాలు), జైహింద్ నాటకాలలో ప్రతిభావంతంగా నటించాడు.పోలాండ్ తెలుగు అసోసియేషన్ వారి 'వినాయక విజయం' పౌరాణిక నాటికలో వినాయకుడి పాత్రను పోషించి ప్రశంసలు అందుకున్నాడు.

పౌరాణిక ఏకపాత్రాభినయాలతో వీక్షకుల



ప్రశంసలు పొందాడు.'గణిత బ్రహ్మ లక్ష్మోజు సంజీవ రాయ శర్మ గారి ఏకపాత్రాభినయం ప్రదర్శిం చి మన్ననలు పొందాడు.సంగీతం, శ్లోక పఠనం, వద్యగానం, వాద్య సంగీతంలోనూ ప్రతిభ కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి.కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ప్రతిష్టాత్మక 'బాల రత్న' పురస్కారాన్ని అందుకున్నాడు.

చిన్న వయసులోనే నటనతో తెలుగు భాషా, సాంస్కృతిక వైభవానికి సేవ చేస్తున్నారు

7.జాహ్నవి బైరూ



తండ్రి కళాబాటలో సాగుతున్న యువ చిత్రకారిణి కళా పరిచయం జాహ్నవి బైరూ చిత్రలేఖనంపై ప్రత్యేక ఆసక్తి, సృజనాత్మకత కలిగిన యువ చిత్రకారిణి. ప్రముఖ కళాకారుడు, PICASSO – The School of Arts వ్యవస్థాపకులు శ్రీ రమేష్ బైరూ గారి కుమార్తె. తండ్రి మార్గదర్శకత్వంలో చిత్రలేఖనంలో శిక్షణ పొందుతూ, తనకంటూ ఒక ప్రత్యేకమైన కళాశైలిని అభివృద్ధి చేసుకుంటోంది. కళారంగంలో ప్రత్యేక నైపుణ్యాలు – అక్రిలిక్ పెయింటింగ్ (Acrylic Painting) – నేచర్ పెయింటింగ్ (Nature Painting) – అబ్స్ట్రాక్ట్ ఆర్ట్ (Abstract Art) – గ్రాఫిక్ ఆర్ట్ (Graphic Art) – ప్రింట్ మేకింగ్ (Print making) – డ్రాయింగ్ మరియు కంపోజిషన్ అక్రిలిక్ రంగుల వినియోగం, విభిన్న ఆకృతుల నిర్మాణం, రంగుల సమన్వయం ద్వారా తన చిత్రాలకు ప్రత్యేకమైన అందాన్ని, ఫినిషింగ్‌ను తీసుకురావడం జాన్వి ప్రత్యేకత. అవార్డులు మరియు విజయాలు – రాష్ట్ర స్థాయిలో 10కి పైగా గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్. – జాతీయ స్థాయిలో సుమారు 6 మెడల్స్ మరియు ట్రోఫీలు. – ప్రతిష్ఠాత్మక బాపు పురస్కారం – ప్రముఖ నటులు శ్రీ తనికెళ్ల భరణి గారి చేతుల మీదుగా అందుకుంది. – మారుతి ఆర్ట్స్ అకాడమీ, గుజరాత్ నిర్వహించిన పోటీలో గోల్డ్ మెడల్. –BA. Reddy గారు ప్రముఖ చిత్రకారులు నిర్వహించిన జనీబీనిణ ఎనిలనీతిఇవబ చిత్రాలేఖనం పోటీలో గోల్డ్ మెడల్. – వివిధ రాష్ట్ర, జాతీయ స్థాయి మరియు ప్రైవేట్ సంస్థల పోటీలలో అనేక బహుమతులు. కళా ప్రదర్శనలు (Art Exhibitions) – ఇప్పటివరకు 10కి పైగా ఆర్ట్ ఎగ్జిబిషన్స్‌లో పాల్గొంది. – రవీంద్రభారతిలో నిర్వహించిన Endless Love – Art Exhibition లో తన చిత్రాలను ప్రదర్శించింది. ఈ సందర్భంగా తెలం గాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ శ్రీ మామిడి కృష్ణ గారి చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంది. 5 వరకు పెయింటింగ్స్ మరియు డ్రాయింగ్స్ అమ్ముడు పోయాయి. 10 వరకు ప్రయివేట్ కలక్షన్స్‌లో ఉన్నాయి వర్క్‌షాపులు మరియు కళా కార్యక్రమాలు PICASSO – The School of Arts ఆధ్వర్యంలో నిర్వహించిన పోర్ట్రెయిట్, పెయింటింగ్, ప్రింట్ మేకింగ్ మరియు ఇతర ప్రత్యేక కళా వర్క్‌షాపుల్లో చురుకుగా పాల్గొంది. నిరంతరం కొత్త కళారూపాలను నేర్చుకుం టూ తన నైపుణ్యాల ను అభివృద్ధి చేసుకుం టోంది. కళాప్రయాణం తండ్రి శ్రీ రమేష్ బైరూ గారి కళా వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఆయన మార్గదర్శ కత్వంలో కళారంగంలో తనదైన గుర్తింపును సంపాదించుకోవాలనే లక్ష్యంతో జాన్వి ముందుకు సాగుతోంది. వ్యక్తిగత వివరాలు – పేరు: జాన్వి బైరూ – తండ్రి: శ్రీ రమేష్ బైరూ – శిక్షణా సంస్థ: PICASSO – The School of Arts విద్యాభ్యాసం: 7వ తరగతి – ప్రధాన కళారంగం: పెయింటింగ్(చిత్రలే ఖం) "రంగులతో భావాలను పలికిస్తూ, కళతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును నిర్మించుకుంటున్న యువ చిత్రకారిణి – జాన్వి బైరూ."

8. పర్సకుర్మ రిషిక

(పద్య కవయత్రి)



10వ తరగతి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగన్నపేట.

రచన: కృషి శతకం


తల్లిదండ్రులు: లత-దేవయ్య

గ్రామం: లింగన్నపేట

మం: గంభీరావుపేట

జిల్లా: రాజన్న సిరిసిల్ల

చరవాణి:7036757647



గైడు టీచర్ : కాల్వ రాజయ్య
9177494235

అందుకున్న ప్రశంసా పత్రాలు

1) రంగినేని కథల పోటీలో గెలుపొందినది

2)తానామహాసభలో పాల్గొనడం

3) శ్రీవాణి సాహిత్య పరిషత్తులో కవిత ఎంపిక కావడం.

4) తెలంగాణ సరస్వత పరిషత్తు 2024 (ధ్రువీకరణ పత్రం)

5. బాల చెలిమి

6. మానేరు రచయితల సంఘం . పత్తిపాక ఫౌండేషన్.

7. తెలంగాణ సరస్వత పరిషత్తు 2025

8. ప్రతిభా దీప్తి పురస్కారం.


9. గునుగు పువ్వుల పుస్తకంలో పద్యాలు.

9. సాగర్ల శ్రీవర్ధన్

సాగర్ల శ్రీవర్ధన్

తరగతి : 8వ తరగతి

పాఠశాల : ఏకలవ్య ఫౌండేషన్ స్కూల్, నల్లగొండ



తల్లిదండ్రులు : డాక్టర్ సాగర్ల సత్తయ్య ధనలక్ష్మి

రచనలు : సుమారు 30కి పైగా కథలు రాశాడు


ఇందులో 17 కథలతో 'రంగుల కలలు' పుస్తకం ప్రచురితమైంది

పొందిన బహుమతులు:

శ్రీ నృసింహ సేవా వాహిని చారిటబుల్ ట్రస్ట్ కరోనాకాలంలో నిర్వహించిన అంతరా ష్ట్రీయ స్థాయి ఆన్లైన్ పోటీలలో జానపదం విభాగంలో నగదు బహుమతి సాధించాడు.

శ్రీ రాగ రమ్య కల్చర్ అండ్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన సింగింగ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి సాధించాడు.

నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్లగొండ ఆధ్వర్యంలో జరిగిన సినారె గీతాలు పోటీలో ప్రశంసా పత్రం అందుకున్నాడు.




శ్రీ వర్ధన్ రచించిన తొలి కథ 'మట్టి గణపతి' నల్లగొండ జిల్లా బాలల కథలు కథా సంకలనంలో ప్రచురితమైంది.

బాల చెలిమి నిర్వహించిన 2025 జాతీయ బాలల కథల పోటీలో రంగుల కలలు కథ తమకథగా ఎంపికైంది.

మాళవి చెలిమి
సంపాదకులు వేద కుమార్,
ప్రొఫెసర్ రఘు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు.

10. ఇంగువ కామేశ్వరి (పద్య ధారణ)

ACHIEVEMENTS & AWARDS
బహుమతులు మరియు ప్రశంసా




పత్రాలు

1. సాధనా సాహితీ స్రవంతి, హైదరాబాద్ వారి తెలుగు బాల మరియు నండూరి శతక పద్య మౌఖిక పోటీల్లో ప్రథమ బహుమతి, 5,000 నగదు బహు మతి, ఒక షీల్డ్ మరియు ఒక మెడల్.
2. బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో 31-05-2026 నాడు హైదరాబాద్‌లో నిర్వహించిన ద్విజ బాలోత్సవం పోటీల్లో తెలుగు పద్యాలు చెప్పినందుకు ప్రథమ బహుమతి మరియు ఒక షీల్డ్.
3. మాతృభాషా పరిరక్షణ సమితి వారు నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పద్యాల పోటీలో ప్రథమ బహుమతి.
4. శ్రీ డి. ఏ. ఎల్. ఎన్. మూర్తి స్మారక సమితి వారి పద్యాల పోటీలో ప్రథమ బహుమతి, ఒక షీల్డ్ మరియు 500 నగదు బహుమతి.
5. సాధనా సాహితీ స్రవంతి, భారత వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సాంబమూర్తి రచించిన "గోవిలాపము" శతక పద్య కావ్యావిష్కరణ సందర్భంగా గోవిలాపము పద్య పఠన ప్రశంసా పత్రం.
6. ఈనాడు వారి ప్రతిభా పాటవ పోటీల్లో వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి.
7. ఈనాడు వారి ప్రతిభా పాటవ పోటీల్లో క్విజ్ పోటీల్లో బహుమతి.
8. ఈనాడు వారి ప్రతిభా పాటవ పోటీల్లో వ్యాసరచన పోటీల్లో బహుమతి.
9. ఈనాడు వారి ప్రతిభా పాటవ పోటీల్లో ప్రాంతీయ స్థాయిలో వక్తృత్వ పోటీల్లో బహుమతి.
10. వర్మ ఫౌండేషన్ వారు నిర్వహించిన పంచతంత్ర కథా కథన పోటీలో ప్రథమ బహుమతి.
11. హరే కృష్ణ హెరిటేజ్ ఫెస్ట్ వారు నిర్వహించిన పౌరాణిక వేషధారణ పోటీల్లో బహుమతి.
12. హరే కృష్ణ హెరిటేజ్ ఫెస్టివల్ వారు నిర్వహించిన కలరింగ్ పోటీలో బహుమతి.
13. తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు నిర్వహించిన 45వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తెలంగాణ స్టేట్‌బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2026-2027లో పాల్గొన్నందుకు ప్రశంసా పత్రం.
14. బి.వి.ఎం.ఎస్.ఎస్. వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన స్పోర్ట్స్ కార్నివాల్‌లో పాల్గొన్నందుకు బహుమతి.
15. 108 పద్యాలు నిర్విరామంగా చెప్పినందుకు గాను ఫస్ట్ ప్లేజ్ వచ్చింది.

ఈ వివరాలను సంకలనం చేసినవారు:

నానీలు



-మాడిశెట్టి గోపాల్
సెల్:944023852

బిందువులు కలిస్తే
సింధువు
మనసులు కలిస్తే
ఆత్మబంధువు.

చితి మంట
శవాన్ని కాలుస్తుంది
చింత
జీవితాన్నే కాల్చేస్తుంది.

స్వేచ్ఛ పరిధి

(కథ)



ఇంటి గంట మోగింది. రుద్రరాజు గారు తలుపు తీసే సరికి బయట నలుగురు యువతీ యువకులున్నారు.

''ఎవరు మీరు? ఏం కావాలి?''

"సర్! బయట 'టు లెట్' బోర్డ్ చూసి వచ్చాం" అన్నాడు ఒకతను.

''అలాగా? సరే, లోపలికి రండి.'' రుద్రరాజు గారు లోనికి దారి తీశారు.

లోపల హాల్లోని సోఫాల్లో కూర్చున్నాక ఒక్కొక్కరు తమను తాము పరిచయం పరిచయం చేసుకున్నారు.

''నా పేరు రుద్రరాజు. విశ్రాంత ప్రభుత్వ ఉన్నతాధికారిని. పిల్లలు విదేశాల్లో ఉన్నారు. నేను మాత్రం మన దేశాన్ని, మన నగరాన్ని విడిచి ఉండలేక ఇక్కడే రోజులు గడుపుతున్నాను. పైన రెండు భాగాలు కుటుంబాలకు అద్దెకు ఇచ్చాను. వారిలో నా పిల్లలనీ, వారి పిల్లల్లో నా మనవలనూ, మనవరాళ్లనూ చూసుకుంటున్నాను. ఈ కింది రెండు పడక గదులు మాత్రం యువతీ యువకులకు అద్దెకు ఇవ్వాలని కోరిక. వారితో ఉంటూ నేను నా వయసును మరిచిపోవాలనుకోవడం ఒక కారణమైతే, నా అనుభవ సారాన్ని, కుటుంబ విలువలని వారికి పంచివ్వాలని మరో కోరిక. నాది చాదస్తమనుకొని, మీ విషయాల్లో జోక్యం చేసుకోకూడదనుకుంటే మీరు తిరిగి వెళ్లిపోవడం మంచిది.''

''అలాంటి దేమీ లేదు బాబాయి గారూ! మాకూ ఈ నగరంలో ఒక పెద్ద దిక్కు ఉండాలని మేమూ కోరుకుంటున్నాం.'' ఒకతను అన్నాడు.

''అలాగైతే సరే. ఇక మీ పరిచయాలు చెప్పండి.''

"మీరేమనుకోకపోతే మేము మిమ్మల్ని బాబాయి అని పిలుస్తాం. నా పేరు అనంత్. మాది ఖమ్మం జిల్లా లోని ఓ పల్లెటూరు. మానాన్న గారు సన్నకారు రైతు. మేము నలుగురం ఒకే సంస్థలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా ఉన్నాము. మేము మా బీ.టెక్. రోజుల్నించి సాహాధ్యాయులం. అదృష్టవశాత్తు మా కందరికీ క్యాంపస్ ముఖాముఖిలో ఒకే కంపెనీలో ఉద్యోగాలొచ్చాయి. మా కెవరికీ పెళ్లి కాలేదు. చాలా మంది పెళ్ళి కాని వారికి ఇల్లు అద్దెకివ్వడానికి వెనకాడుతారు. ఇప్పుడున్న ఇంటి వారు మమ్మల్ని ఖాళీ చేయమన్నారు.

అందుకే మేము ఒకేచోట కలసి ఉండాలనే ఉద్దేశ్యంతో అద్దె ఇంటి కొరకు వెతుకుతున్నాము.

"మీ లాంటి వారికి ఈ ఆర్థిక జిల్లా పరిసరాల్లో చాలా పీ.జీ. వసతు లున్నాయి కదా? అక్కడెందుకు ప్రయత్నించలేదు?" రుద్ర్రాజు సందేహం.

"పీ. జీ. వసతు లు ఆడవారికి వేరు, మగవారికి వేరుగా ఉంటాయి. కాని మేమందరం కలిసి ఉండాలనుకుంటున్నాము. అందుకే ఏదైనా ఇల్లు అద్దెకు ఉందేమోనని చూస్తున్నాం. నా పేరు ఆకాశ్, మాది

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు. మా నాన్నగారికి చేపల చెరువులు న్నాయి.''

"ఔను బాబాయ్ గారూ! మా మధ్య గట్టి అనుబంధం ఏర్పడింది. అందుకే మేమంతా కలిసి ఒకే చోట ఉండాలనికుంటున్నాము. నా పేరు ఇందుజ. మాది కామారెడ్డి జిల్లా. మా నాన్నగారు అదే జిల్లా లోని ఓ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా చేస్తున్నారు.''

"ఇక నా విషయానికి వస్తే, నా పేరు ఈషాని. మాది రాజమండ్రి. మా నాన్న గారికి అక్కడ కొన్ని వ్యాపారాలున్నాయి. నిజానికి నేను యం.బీ.ఏ. చేసి, తన వ్యాపారాలు చూసుకోవాలని నాన్న గారి కోరిక, కాని నాకేమో వీరితోనే ఉండాలని ఉంది. అందుకే వీళ్లతో పాటు అదే కంపెనీలో ఉద్యోగం చేయడానికి తయారయ్యాను.''

''సరే! పరిచయాలయ్యాయి కాబట్టి మిగతా విషయాలు మాట్లాడుకుందాం. ఈ మేడలో కింద మూడు పడక గదులు, హాలు, వంటగది ఉన్నాయి. నేను ఒక పడక వాడుతూ మిగతా రెండు పడక గదులు యువకులకు అద్దెకు ఇవ్వాలని, బయట ఫలకం పెట్టాను. ఆలూ మగలైన ఇద్దరు పనివాళ్లు వంటా, మిగతా ఇంటి పనులు చేస్తుంటారు. వారు మేడ బయటి రెండు గదుల్లో కాపురం చేస్తున్నారు. వారి పిల్లలను నేనే చదివిస్తున్నాను.

మీరు కావాలంటే వారితో మాట్లాడు కొని మీ భోజన వసతి కూడా ఇక్కడే

యువకులకు అద్దెకు ఇవ్వాలని కోరిక. వారితో ఉంటూ నేను నా వయసును మరిచిపోవాలనుకోవడం ఒక కారణమైతే, నా అనుభవ సారాన్ని, కుటుంబ విలువలని వారికి పంచివ్వాలని మరో కోరిక. నాది చాదస్తమనుకొని, మీ విషయాల్లో జోక్యం చేసుకోకూడదనుకుంటే మీరు తిరిగి వెళ్లిపోవడం మంచిది.''

ఏర్పాటు చేసుకోవచ్చు. బయట రెండు కార్లకు గ్యారేజ్ ఉంది. ఒక దాంట్లో నా కారు ఉంటుంది. మిగతాది మీ కారు కోసం వాడుకోవచ్చు.

అంటే ఇది కూడా ఇక ఒక విధంగా పీ.జీ. సౌకర్యం అనుకోవచ్చు. ఐతే నేను ఇంటి అద్దె మాత్రం తీసుకుంటాను, భోజన, ఇతర పనులకు మీరు మా పనివారితో మాట్లాడుకోండి. దాంట్లో నా ప్రమేయం ఉండదు. ఇక గదుల అద్దె అంటారా, తలా ఇంతని లేదా, అందరూ కలిసి ఇంతని ఇవ్వండి.''

''మాకు సమ్మతమే బాబాయ్ గారూ! అద్దె ఎంతో చెబితే ఇప్పుడే బయానా గాని, ముందస్తు మూడు నెలఅద్దె గాని ఇస్తాము.'' ఆకాశ్ అన్నాడు.

''ఉండండి. అప్పుడే ఐపోలేదు. నావి కొన్ని శరతులున్నాయి. ఆ తర్వాతే మీ నిర్ణయం చెప్పండి''

''అవేంటి బాబాయ్?'' ఈశాని అడిగింది.

''మొదటిది. నేను పక్కా శాఖాహారిని కాబట్టి ఈ ఇంటిలో మాంసాహారం వండడం గాని, స్విగ్గీ, జొమాటో ల ద్వారా తెప్పించుకోవడం గాని చేయకూడదు. రెండోది, బయట ఎక్కడికి పోయినా, ఏం చేసినా, రాత్రి పది గంటలలోపు ఇంటికి చేరాలి. మూడవది, గదుల్లో తాగి తందనాలాడడం అస్సలు పనికి రాదు. ప్రతి పడక గదిలో టీ.వీ. సౌండ్ వ్యవస్థ ఉంది గదాని, ఎక్కువ శబ్దం పెట్టి ఇతరులను ఇబ్బంది పెట్టకూడదు.

నాల్గవది, ఆడవారు ఒక గదిలో, మగ వారు ఇంకో గదిలో, ముఖ్యంగా రాత్రిల్లు, స్థిర పడాలి. మిరంతా వయసులో ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. ఈ ఇంట్లో వెకిలి వేశాలు పనికి రావు. మీకు శని ఆదివారాలు సెలవులు కాబట్టి ఏదో ఒక సాయంత్రం ఓ రెండు గంటలు నాతో గడపాలి. తక్కువ అద్దెతో నేను యువకులకు ఇక్కడ వసతి సౌకర్యం కల్పించడం లోని నా ముఖ్య ఉద్దేశ్యం వారితో కలివిడిగా ఉంటూ చురుకుగా ఉండడమే. ఈ శరతులు మీకు నచ్చితే మనం అద్దె, ఇతర విషయాలు మాట్లాడుకోవచ్చు.'' ఆ యువతీ యువకులు ఒకరి నొకరు చూసుకున్నారు. కళ్ళతో మాట్లాడుకున్నారు. ఆ తర్వాత అనంత్,

''మాకు సమ్మతమే బాబాయ్ గారూ! కుటుంబం లోని ఒక పెద్దగా మీరు చెప్పిన అన్ని విషయాలు, మా మంచి కొరకే అని మాకు తెలుసు. మేము కూడా మంచి సంస్కారవంతమైన కుటుంబాల్లో నుంచే వచ్చాం.

మిగతా సాఫ్ట్ వేర్ ఉద్యోగుల్లాగా మాకు పబ్ లకూ, బార్ లకూ పోయే అలవాటు లేదు. అద్దె ఎంతో చెబితే ఇప్పుడే ముందస్తు కొన్ని నెలల అద్దె ఇస్తాం.''

రుద్రరాజు గారు అద్దె విషయాలు చెప్పారు. దానికి ఒప్పుకున్న యువతీ యువకులు అప్పుడే ఆ మొత్తం ఇచ్చేశారు. తాము ఎప్పుడు ఉండాడానికి వచ్చేది కూడా చెప్పారు.''

''మీరు ఉండడానికి వచ్చేలోగా నేను మా న్యాయవాదితో మాట్లాడి ఒప్పంద పత్రం సిద్ధం చేస్తాను. దానిపై మీరందరూ సంతకాలు చేయాల్సి ఉంటుంది''

దానికి కూడా వారంతా ఒప్పుకుంటున్నట్టుగా తలలూపి సెలవు తీసుకున్నారు.

ఓ వారాంతంలో వారందరూ తమ తమ ముల్లే మూటాలతో, తమ కారులో తోపాటు, రుద్రరాజు గారి భవనంలో దిగారు. రుద్రరాజు గారి పని మనుషుల తో ఆకాశ్ మాట్లాడ సాగాడు?

''చూడు బాబూ నీ పేరేంటి?''

''పోశాలు బాబు గారూ.''

''సరే మాకు ప్రొద్దున ఏడు గంటల కల్లా చాయ్ కావాలి. ఆ తర్వాత ఎనిమిది గంటలకు ఏదో టిఫిన్ సిద్ధం చేయాలి.'' అనంత్ కొనసాగించాడు.

''ఇక పగలు మేము మా కంపెనీ క్యాంటీన్ లోనే భోం చేస్తాం. రాత్రి ఎనిమిది గంటల వరకు రొట్టెలు అన్నం తో భోజనం సిద్ధం చేయాలి.'' ఇందుజ అందుకుంది.

''నీ పేరేమిటమ్మా?'' పోశాలు భార్యని, ఈశాని అడిగింది.

''కొమురవ్వ అమ్మగారూ.''

''పేరు బాగుంది. మా బట్టలు ఉతుకాలి. చేతులతో ఉతుకుతావో బట్టలుతికే మశీన్ లో ఉతుకుతావో నీ ఇష్టం. బట్టలుతుకడానికి, బాత్ రూంలు కడగడానికి కావలసిన వస్తువులు మిరే తెచ్చుకోండి. వాటి డబ్బులు వేరేగా ఇస్తాం.'' ఈశాని స్పష్టంగా చెప్పింది.

''ఇక మా భోజనానికీ ఇతర పనులకు ఎంత ఇవ్వాలో చెప్పండి.'' ఆకాశ్ అడిగాడు.

''ఏదో మీకు తోచిందివ్వండి బాబు గారూ.'' పోశాలు అన్నాడు.

''అలా కాదు. పని చేసేది మీరు. ఎంత చెబితే అంత ఇచ్చేస్తాం.'' అనంత్ అన్నాడు.

'' మేము మాట్లాడుకొని రేపు చెపుతాము బాబు గారూ. అంది కొమురవ్వ. అలాగే రాత్రి భోజనానికి తయారు చేయండి. ఇదిగో ఈ డబ్బులు ఉంచండి'' అని కొంత సొమ్ము ఇచ్చాడు ఆకాశ్.

మర్నాడు పని మనుషులు తమకు నెల నెలా ఇవ్వ వలసిన మొత్తం చెప్పారు. అంతకంటే కాస్త ఎక్కువే ఇస్తామని, ఆ యువకులు ఒక నెల మొత్తం ముందస్తుగా ఇచ్చారు.

మర్నాటి నుంచి వారు తమ తమ రుటీన్‌లో పడ్డారు. అప్పుడప్పుడు రుద్ర రాజు గారు వారిని పలకరిస్తున్నారు. సాధారణంగా రాత్రి వారంతా కలిసే భోజనాలు చేస్తున్నారు. రుద్రరాజు గారు తమ కుటుంబ విషయాలూ, తన ఉద్యోగ విజయాలూ వారితో పంచుకుంటున్నారు. యువత కూడా తమ కంపెనీ లోని సంఘటనలూ, తమ కుటుంబ సంగతులూ చెబుతోంది. ఆ నెల ఆఖరు శనివారం ఓ సాయంత్రం వారంతా ఆ బంగళా టెర్రెస్ పై అక్కడి మొక్కల, చెట్ల మధ్య పడక కుర్చీల్లో కొలువు దీరారు. నేటి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు మొదలుకొని, దేశ, అంర్జాతీయ విషయాలపై వారి చర్చ కొనసాగింది. రుద్రరాజు గారి లోతైన అధ్యయనం గమనించి, యువతీయు వకులు చాల ప్రభావితమయ్యారు. ఇక వారు కూడా ప్రస్తుతం అంతర్జాలం లో, ఐ.టీ. రంగంలో జరిగే పరిణామాల గురించి వివరించారు. ముఖ్యంగా ఏ. ఐ. (ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్) గురించి రుద్రరాజు గారు తన సందేహాలను వెలిబుచ్చి, సమాధానాలు రాబట్టారు. అల్పాహారంతో వారి సమావేశం ముగి సింది.

ఓ రోజు రాత్రి రుద్రరాజు గారు ఏదో వస్తువు అవసరమై హాల్లోకి రాబోయారు. అప్పుడు తలుపు చాటు నుండి వారు చూసిన దృశ్యం, వారి అనుమానానికి దారి తీసింది. ఆ తర్వాత వారు చాలా కలత చెందారు.

నేటి యువత ప్రవర్తనపై రోత కలి గింది. తాను ఏమనుకొని వీరిని చేరదీ శాడు? వీరేం చేస్తున్నారు? రెండు మూడు రోజులు చాలా మధన పడ్డారు. ఆ తర్వాత తాడో పేడో తేల్చుకుందామని వారందరినీ ఆ శనివారం సాయంత్రం, భవనం మేడ మీద సమావేశానికి పిల్చారు.

"మీరేదో సంస్కారవంతులమన్నారు. ఇదేనా మీ సంస్కారం?" రుద్రులయ్యారు రుద్రరాజు. యువత అవాక్కయింది. తమ గుట్టు రట్టయిందనే సందేహం వారికి కళ్లలో

స్వేచ్ఛ ఆలోచన, మంచిదే కాని విచ్చలవిడితనం మాత్రం కాదు. మన సమాజంలో వివాహ వ్యవస్థ ఎంతో పవిత్రమైనది. దాన్ని మీ శరీరావసరాల కోసం మలినం చేయకండి.

కనబడింది. ఐనా బింకంగా, "దేని గురించి బాబాయ్ మీరనేది?" అన్నాడు ఆకాశ్.

'దేని గురించో మీకు బాగా తెలుసు. ఇంకా బుకాయించకండి. మూడు రోజుల క్రితం అర్ధరాత్రి, ఇందుజ మీ గదిలోకి, నువ్వు అమ్మాయిల గదిలోకి చప్పుడు చేయకుండా వెళ్లడం నేను కళ్లారా చూశాను. అప్పుడు,

మీరంతా ఎందుకు ఒకే చోట కలిసి ఉండాలనుకున్నారో అర్థం అయింది. దీనికి మీ సంజాయిషీ ఏమిటి?'' ఖంగుతింది యువత. వారు నలుగురూ ఓ మూలకు పోయి గుసగుస లాడారు. తిరిగి వచ్చి, ఆకాశ్ మొదలు పెట్టాడు "బాబాయ్!"

"ఇక నుంచి నన్ను బాబాయ్ అని పిలువ వద్దు.''

"సరే సర్! ఇంత తెలిసింతర్వాత, మీనుండి ఇంకా దాచడంలో అర్థం లేదు. నిజానికి ఈశాన్ నేను, ఆనంత్ ఇందుజ, దాదాపు రెం డు సంవత్సరాల నుంచి కలిసి ఉంటున్నాం''

"అంటే ఇప్పుడు మీ యువతలో పేరుకు పోయిన సహ జీవన జాడ్యమా?" రుద్రరాజు గారు గర్జించారు.

"దానికి మీరే పేరైనా పెట్టండి. మా కుటు ంబ నేపథ్యాల వల్ల, మా పెళ్లికి ఇంట్లో వారు ఒప్పుకుంటారనే నమ్మకం మాకు లేదు. ఐనా సాన్నిహిత్యం వల్ల వయసు తెచ్చిన ఒత్తిడికి తట్టుకోలేకున్నాం. అందుకే కొంత మంది మా సహోద్యోగులు లాగా మేము కూడా సహజీవనం చేస్తున్నాం. మా కాళ్లపై మేము నిలబడ్డాం. ఓ సంవత్సరం తర్వాత బ్యాంక్ అప్పుతో మా కంటూ ఫ్లాట్లు ఏర్పరచుకొని పెళ్లిళ్లు చేసుకునే ఆలోచన ఉంది.

ఒక వేళ మా ఇంట్లో వారు ఒప్పుకోకున్నా మేము వివాహం చేసుకో దలిచాం.''

"మీ మీద చలం ప్రభావం బాగా పడ్డట్టుంది. అతని పుస్తకాలు చదివారా ఏమిటి?"

"అందులో తప్పేముంది సర్. ఔను మేమంతా ఒక విధంగా చలం పుస్తకాలు చదివిన తర్వాతే ఒకరిపై ఒకరి ఆకర్శణలో పడ్డాం. మాకు నచ్చిన వారితో కలిసి ఉండే ధైర్యం వచ్చింది."

అడవి-ఊరు

అడవిలో
ఒక్క ప్రాణానికే ముప్పు!
ఊళ్ళో
ప్రాణానికీ, ధనానికీ, మానానికీ
అన్నిటికీ ముప్పే!
అడవిలో జంతువులు!
ఊళ్ళో మనుషులు!

-పురిపండా అప్పలస్వామి

''చలం అన్నట్టు ప్రతి వారికి, ముఖ్యంగా ఆడవారికి స్వేచ్ఛ అవసరమెంతో ఉంది కద బాబాయ్. ఈ సమాజ కట్టడుల వల్ల ఎంతో మంది చాటు మాటు వ్యవహారాలు సాగిస్తున్నారు, కానీ ధైర్యంగా తమ భావాల ను వ్యక్త పరచి స్వేచ్ఛగా తమకు నచ్చినట్టు ఉండ లేకున్నారు.'' ఈశాన్ మధ్య లో అందుకుంది.

"మీరూ అదే చేస్తున్నారుగా. అది నాకు అస్సలు నచ్చలేదు. ఆడవారు ముఖ్యంగా తమకు తాము స్త్రీవాదులమని చెప్పుకునే వారు, చలాన్ని ఎందుకు నెత్తినెందుకు ఎత్తుకున్నారంటే, వారికి స్వేచ్ఛ కాదు, విచ్చలవిడితనం అంటే చాలా ఇష్టం. స్వేచ్ఛకు, విచ్చలవిడితనానికి చాలా భేదం ఉంది. చలం తన రచనల్లో చాలా మట్టుకు వివాహేతర సంబంధాల గురించే రాశాడు. ఒక విధంగా సంఘం కట్టుబాట్లను ఎదిరించమని ఆడవారిని ప్రోత్సహించాడు. దానికి స్త్రీ స్వేచ్ఛ అని పేరు పెట్టాడు. తను కూడా నలుగురైదు గురితో వివాహేతర సంబంధాలు కలిగి ఉన్నానని స్వయంగా చెప్పాడు. అలాంటి వాఙ్ణి ఆదర్శంగా తీసుకొని మీరు, స్వేచ్ఛ గా, కాదు విచ్చలవిడిగా ఉంటున్నారు. మన సంస్కృతి అంటే ప్రాణం పెట్టే నాకు, మీ ఈ ప్రవర్తన జీర్ణం కావడం లేదు.'' రుద్రరాజు గారు స్పష్టం చేశారు.

అప్పుడు అనంత్ అన్నాడు. "ఇప్పుడు మమ్మల్ని ఉండమంటారా? పొమ్మంటారా?"

"మీకు నేనెందుకు చెబుతున్నానో అర్థం చేసుకోండి. స్వేచ్ఛ ఆలోచన, మంచిదే కాని విచ్చలవిడితనం మాత్రం కాదు. మన సమాజంలో వివాహ వ్యవస్థ ఎంతో పవిత్రమైనది. దాన్ని మీ శరీరావసరాల కోసం మలినం చేయకండి. అంతగా స్వేచ్ఛ అనే విచ్చలవిడితనం గురించి రాసిన చలం ఏం చేశాడు? చివరకు రమణ మహర్షి ఆశ్రమంలో తేలాడు కదా? ఆ సంగతి మీకక్కరలేదు, కాని అతని రచనలనుండి మీకు అనుకూలంగా ఉన్నవి మాత్రం, ఒంట బట్టించుకున్నారు. దాన్ని అవకాశవాదం అంటారు. అది మీలాంటి చదువుకున్న యువత ఆచరించ దగినది కాదు.''

"మాకు కొంత సమయం ఇవ్వండి సర్. ఈ లోగా మీరు పెళ్లి చేసుకుంటే నా అంత ఆనంద పడే వారుండరు.అవసరమైతే మీ పెద్ద వారితో మాట్లాడి, మీ పెళ్ళికి ఒప్పించే బాధ్యత తీసుకుం టాను. నేను ముందుండి మీ పెళ్ళి కూడా జరిపిస్తాను.'' 'అంతకంటే మాకు కావల సింది ఏము ంది బాబాయ్? ఈ లోగా మే ము కూడా బాగా ఆలోచించి మా నిర్ణయం చెబుతాం.'' ఈ సారి ఇందుజ చొరవ తీసుకుంది.''అలాగే కానీయండి. నేను చెబితే అది బలవంతం పెట్టినట్టౌతుంది కానీ, మీకు మీరే పెళ్లయే దాకా, నం యమనం పాటించండి. శుభం.''



-అంబల్ల జనార్దన్
సెల్:09987533225

మొగ్గలు



-భీంపల్లి శ్రీకాంత్
సెల్:9032844017

నగరాలను పోగులుగా మార్చి అందంగా
పట్టుచీరనేసి
బంగారు జలతారును సింగారముగా మెరిపిస్త
పొట్టలు మాడినా పట్టుచీరను వెలిగించేది నేతన్నలు.
మానవ నాగరికత పరిణామాలకు సజీవసాక్ష్యమై
భారతదేశ సంస్కృతి మూలాలకు జీవనాడయ్యింది
ప్రపంచానికి బట్టలుకప్పిన మహాదాతలు చేనేతలు.

నానీలు

ఇప్పుడు దేశం.. సొంతం
ఓ.. ఆట బొమ్మ
క్యాపిటలిస్టుల
చేతుల్లో...!.

-అవ్వారు శ్రీధర్‌బాబు
సెల్:8500130770



మనసు కూడా
తడుస్తుంది
కవిత్వపు జల్లు
కురిసినప్పుడు.

సమాజానికి దిక్సూచిలా గఫార్ కవితలు

పుస్తక సమీక్ష



ప్రతులకు: ఎం.ఏ.గఫార్
ఉప్పునుంతల,
నాగర్‌కర్నూల్-509 376

'మేలుకొలుపు' వచన కవితా సంకలనం ఒక తీరని దాహం. ఈ సాహిత్య దాహాన్ని కవితల రూపంలో మనకు అందించినది కవి హాజీ యం.ఎ.గఫార్‌గారు. వీరి రచనల్లో నిజాయితీ వుంది. ఏదో సందేశాన్ని పాఠకులకు చేర్చాలన్న తపన వుంది. ఇంతకు ముందు ఐదు సంపుటాలను సాహితీలోకానికి అందించారు. నీరే సకల కోటికీ ప్రాణాధారం కావున, నీటిని ఒడిసి పట్టాల న్నారు. భూగర్భంలో దాచి పెట్టా లనీ, తద్వారా చెరువులు కుంట లు తొణికిసలాడాలనీ చెప్పిన గఫార్ నీటి జనవనరులను కాపాడుకోవాలి అన్న సందేశాన్ని చక్కగా అందించారు. వీరి రచనల్లో, ఒక రిధమ్ వుంది. ఒక విధంగా హుషారుగా సాగింది. వీరి రచన. అన్నీ లుకలుకలు, పకపకలు, చిలువలు, పలువలు, వలువలు, ఎగురుడు, దూకుడు, దుముకుడు.. ఇలా సాగింది వీరి కవిత. మొత్తం 46 కవితలు న్నాయి ఈ పుస్తకంలో. చివరి కవితను బాబా అంబేద్కరుని మెచ్చుకుంటూ, గుండె గుండెలో దాగుంటావ్ అంబేద్కరా అంటూ వారికి తన నివాళులు అర్పించిన తీరు బాగుంది. నా తెలుగు భాష పాడరా తెలుగోడా, పాడరా, మేరా జెండా, మేరా జెండాకు సలాం, వంటివి ప్రభోదాత్మకంగానే గాక వారికున్న అపారమైన ప్రేమా భిమానాలకు నిదర్శనంగా నిలిచాయి. రైతు అందరివాడనీ, వాడిని ఆదుకోండి అంటూ రైతు బిడ్డలను తన బిడ్డలుగా నెంచి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆలోచించు అన్న కవిత నిజంగా అందరినీ ఆలోచింపజేస్తుంది. ఒక ప్రక్కన సంఘం లోని కుళ్లు ను కడిగేస్తూ రాస్తూనే, మరో పక్కన ఎంతో ఉత్తేజ పూర్వకంగా వీరి కవితలు వుండటం నాకు బాగా నచ్చింది. ప్రతి ఉదయం ఒక నవోదయం. ప్రతి వసంతం మన సంతోషం అంటూ ఎంకరే జింగా వీరి కలం సాగింది. వాన మ్మకు వందనం ఒక పాటలాగా సాగింది. వీరి కవితా ధోరణి అంతా నిర్మొహమాటలుగా సాగిం ది. వీరి కవితా ధోరణి అంతా నిర్మొహమాటలుగా సాగింది. నోటు జూసి ఓటు అమ్ముకోవ ద్దురా, నోట్ల మన్ను కొట్టి పోతారురా అంటూ ఓటు పవిత్ర తనూ మన హక్కునూ గుర్తు చేశా రు. 'చివరి దశ' అన్న రచనలో సీనియర్ సిటిజన్స్‌కు ఎంతో మర్మగర్భంగా సలహాలు ఇస్తూ, అనాధ బ్రతుకాయె అన్నీ వున్నాన దంలో ఎంత నిజం దాగుందో మరి. పెద్దనోటు రద్దు కవిత కూడా సరదాగా వుంది. గద్దొచ్చె కోడిపిల్ల కియ్యం కియ్యం, పల్లెలో జనం పియ్యం, పియ్యం, అబ్రక దబ్ర దబ్రకఅబ్ర మాంత్రికుని చేతిలో మంత్రదండం- వద్దు వద్దు పగవానికి కూడా ఈ బాధ వద్దు అంటూ రాసిన కవిత కోపంతో నవ్వు తెప్పిస్తుంది. మన గఫార్ కవితలన్నీ అంతే హుషారు గా సాగాయి. హైహైరా హైదరాబాద్, సై సై రా సైబరా బాద్, మత సామరస్యాన్ని కాపాడుతున్న షహరే హైదరాబాద్ అంటూ సలాం చెప్పిన తీరు గఫార్‌కే సాధ్యం అనిపించింది. 'పిల్ల పిల్లంటరే' అన్న కవితలో ఎంతో గంభీరంగా సందేశాన్ని అంది ంచిన తీరును గఫార్ భాయ్‌కు నేను ముబారక్‌బాత్ చెప్పాల్సిందే మరి. ఎంత అంద ముగ నున్నదోయ్ నా తెలుగు భాష అంటూ మాతృభాషను మరవక మాట్లాడుకుందాం అన్న పిలుపు గఫార్‌గారి నోట విని ఆనం దపడ్తాను. చిగురించ నివ్వండి కవితలో సందేశం వుంది. మేరా జెండాలో మత సామరస్యాన్ని కాపాడుకుంటూ, ఉగ్రవాదాన్ని తరిమి కొడుతూ, దేశ సమైక్యతకై పాడుపడుతూ సహనముతో వుండాలన్న పిలుపు భళిరా అనిపించింది. ' ఏ కుల మందు ను' అన్న రచనలో అక్షరాల వాతలు పెట్టారు కుల వాదులకు సంస్కారవంతంగా.

మనిషిగా మూలాధారం ఆత్మీ యత. అదే మనుగడకు ఆధారం. గఫార్ కవిత్వాల్లో ఏదో తెలియని ఆత్మీ యాను బంధం వుంటుంది. అమ్మా అని నోరారా పిలిచె నారు అదృష్టవంతులంటూ అమ్మ ప్రేముంటే చాలురా అమృతము దాని ముందు బలాదూరురా అన్న కవిత జోలపాట పాడి నిద్ర పుచ్చుతుంది. 'ఏమీ మారెను?' అన్న కవితలో నేటి సమాజంలోని రుగ్మతలను ఎత్తి చూపారు. మానవత్వానికి మచ్చ దెచ్చారంటూ వాపోయారు. ప్రభోదం బాగుంది. మన కలాంకు సలాం, చట్ట శృంఖలాలను తెం చుకుందాం, శాంతిదూత, పద ండి ముందుకు, కరోనా సుద్దులు బాగున్నాయి. రైతుగోస, రైతే నా దోస్త్, శ్రమజీవి వంటి కవితల్లో మానవీయత కనిపించింది. బతుకమ్మ గేయంలాగా సాగి డిఫరెంట్‌గా వుందనే చెప్పాలి.

'కవి వలుకులు' అంటూ గఫార్ ఆశించిన రీతిగా ఈ కవితలు పాఠకులకు అందాయనే చెబుతా ను. రచయిత కలం నుండి మరిన్ని ఆలోచింపజేసే కవితలు రావాలని ఆశిస్తాను.



- దా॥ పులివర్తి కృష్ణమూర్తి
సెల్:9949092761

ఇది-అది

సూర్యోదయం అయ్యిందంటే..
సూర్యాస్తమయం కూడా వస్తుంది
మబ్బులు ఉన్నాయంటే..
వర్షపు జల్లులు కూడా కురుస్తాయి
పరీక్ష జరిగిందంటే ..
ఫలితం కూడా వస్తుంది
నేడు ఉంది అంటే..రేపు కూడా వస్తుంది
చీకటి ఉందంటే..
వెలుతురు రావడం ఖాయం
బాధలు ముసురుకున్నాయంటే..
సుఖాల ఆలింగనం తప్పదు
విత్తనం నాటామంటే..
పంట కూడా పండుతుంది
నిశ్శబ్దం ఆవహించిందంటే..
శబ్దం కూడా వినపడుతుంది
ద్వేషం ఉందంటే..
ప్రేమ కూడా ఉందని అర్థం
చెట్టు ఉందంటే..ఆకు కాయ పండు ఖాయం
రవి వచ్చాడు అంటే..
శశి కోసం కూడా వేచి చూడు
జీవితం ఉందంటే..
సవాళ్లు కూడా ఉంటాయి
నిరాశ ఉందంటే.. ఆశ కూడా ఉంటుంది
ఇతరుల్ని బాధపెట్టావంటే..
నిన్ను బాధపెట్టే వారుంటారు
జననం ఉందంటే..మరణం కూడా తథ్యం
సంసారం ఉందంటే..
కష్టసుఖాలు ఉంటాయి
ఇది ఉందంటే..
అది కూడా ఉంటుంది !

-మధుపాళీ,9949700037



వెలుగు విత్తనం

ఒక దీపం వెలిగించు –
చీకటి గదిలో కాదు...
చీకటి మనసుల్లో!.
అది మట్టి ప్రమిద కావచ్చు...
నీ గుండె లోతుల్లో నిద్రపోయిన మానవత్వం కావచ్చు...
వత్తి నూనెతో తడిసిన దారం కాదు....
నీ కన్నీటితో తడిసిన ఆశయం కావాలి!
ఒక దీపం వెలిగించు, –
కార్పొరేట్ వెలుగుల్లో కళ్ళు చెదిరిన నగరంలో కాదు....
కరెంటు స్తంభమే ఎరుగని పల్లె గుడిసెలో!.
అజ్ఞానపు చీకటి అలముకున్న బడి గోడల మధ్య....
అక్షరం రాని పిల్లాడి కళ్ళలో
అమ్మలా, అక్షరమై వెలిగించు!
ఒక దీపం వెలిగించు –
దేవుడి గుడిలో కాదు...
మనిషి బతుకు గుడిలో!.
కులం పేరుతో, మతం పేరుతో
మనుషుల్ని విడదీసే
కుంపటై కాదు...
కాంతి రేఖని వెలిగించు!
అది దీపం కాదు – ఒక ప్రశ్న!
అది వెలుగు కాదు – ఒక నిరసన!.
ఒక దీపం వెలిగించు,
నీ కోసం కాదు...
నీ తర్వాత తరం కోసం!.
గాలికి ఆరిపోయే దీపం కాదు,
గాలినే ఎదిరించే దీపం కావాలి....
నిన్ను నువ్వు కరిగించుకుని...
ఇతరులకు వెలుగునిచ్చే
కొవ్వొత్తిని వెలిగించు!.
చివరకు –
చీకటిని తిట్టడం ఆపి,
ఒక దీపం వెలిగించు!
ఆ ఒక్క దీపం చాలు,
వేయి దీపాలకు దారి చూపడానికి!!!

–డా. ఆళ్ళ నాగేశ్వరరావు
7416638823

కరెంట్ దీపాల వెనుక దేవుడు

మనం హాయిగా నిద్రపోయే వేళ
మేఘం ఉరిమి,
గాలి విసిరి,
తీగ తెగిన వేళ
ఒకడు నిచ్చెన భుజాన వేసుకుని
చీకటితో యుద్ధానికి బయల్దేరతాడు.
పోల్ ఎక్కుతుంటే అది తపస్సులా ఉంటుంది
వైరు పట్టుకుంటే ప్రాణం గుప్పిట్లో పెట్టుకున్నట్టే
వాన తడిపినా,



ఫేస్ బుక్ "అమరావతి సాహితీ మిత్రులు" గ్రూపులో డా॥ రావి రంగారావు వారం వారం సాహిత్యం వర్క్ షాపులు నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు. ఈఈ వారం వచన కవితల వర్క్ షాప్...అంశం " ఒక దీపం వెలిగించు". విజేతల కవితలు చదవండి. –సంపాదకులు

–డా॥రావి రంగారావు
9247581825

ఎండ కాల్చినా
ఇంటింటా వెలుగు నిలబెట్టడమే అతని దీక్ష.
తారలు ఆకాశంలో మెరిస్తే ఏముంది,
అతడు ముట్టుకున్న ప్రతి పోలూ నేలమీద నక్షత్రమే.
మన స్విచ్ వేసిన వెంటనే వచ్చే కాంతి వెనుక
ఒక కరెంటోడి చెమట చుక్క దాగుంది.
పండగ పూట అందరూ దీపాలు వెలిగిస్తే
అతడు మాత్రం ఫ్యూజ్ పిలిచిన చోట నిలబడతాడు...
పిల్లల కేరింతల మధ్య కరెంట్ పోతే
వారికి ఉత్సాహం తెచ్చేందుకు...
తీగల ఉయ్యాల ఆట కోసం నిచ్చెన ఎక్కుతాడు...
కాళ్ళకు బూట్లు, చేతికి గ్లౌజులు, నడుముకు బెల్టు అవే
అతని ఆయుధాలు, అవే అతని కవచాలు,
ఒక్క క్షణం ఏమరినా మృత్యువు పలకరిస్తుంది,
అయినా వెనకడుగు వేయడు,
ఉద్యోగ ధర్మం...
అదే అతని బ్రతుకు వెలుగు.
ట్రాన్స్ఫార్మర్ గుండె చప్పుడు వింటాడు,
లైన్ ఫాల్ట్ ఎక్కడుందో వేలితో చూపిస్తాడు,
మన ఇంట్లో టీవీ, ఫ్రిజ్, ఏసీ ఆడుతుంటే
అతని ఇంట్లో ఇల్లాలు, పిల్లల గుండెలు మాత్రం
దడదడలాడుతుంటాయి...
ట్రాన్స్ఫార్మర్ గుండె చప్పుడు వినే వైద్యుడు....
ఫాల్ట్ ఎక్కడో కనిపెట్టే మాంత్రికుడు.
మన ఇంట్లో వెలుగు పాట పాడితే అతని గుండెల్లో రేపు
వెలుగు చూస్తానో లేదో అనే గుబులు పరిగెడుతుంది...
పవర్ కట్ ఉంటే
వేసవి తాపానికి మనం విసుక్కుంటాం.
మనకు చల్లదనాన్ని ఇచ్చే అతను
11 కేవీ లైన్ మీద పడ్డ చెమట ధారలు ....
ఎవరికీ కనిపించవు,
కానీ లైట్ రాకపోతే మాత్రం మొదట
మనం తిట్లు వర్షం కురిపించేది అతని పైనే....
దీపావళి రోజు మన ఇల్లు కాంతులతో నిండితే
అతని కళ్ళు మాత్రం ఊరంతా
కరెంట్ ఉందా... అని వెతుకుతాయి...
పండుగ అంటే మనకు సంబరం,
అతనికి మాత్రం అది కర్తవ్యం.
షాక్ కొట్టి కిందపడ్డ వార్త వింటే
గుండె ఆగినంత పనవుతుంది,
కానీ మళ్ళీ తెల్లారేసరికి
ఇంకొకడు నిచ్చెన భుజాన వేసుకొని
అదే చీకటితో యుద్ధానికి బయలుదేరతాడు,
ఎందుకంటే వెలుగు ఆగకూడదు...
ఊపిరి ఆగినా సరే.

–డా. జి. మాలతి
94908 24860

ఆశల వెలుగు

గూడూ లేక, కూడూ దొరకక
ఎముకలు కరిగేటోడి కష్టానికి
విలువలేని ఈ లోకంలో
ఆశల దీపాన్ని వెలిగించు!.
చీకట్లో మృగ్యమైపోయే
బతుకుల రోదన చూస్తూ
దిక్కు తోచని మనుషుల నడుమ
నమ్మకమై నిలబడేందుకు
ధైర్య దీపాన్ని వెలిగించు!.
కన్నీటి సముద్రంలో మునిగేటోడికి
చేతినిచ్చి ఆదుకొనే ఆసరాగా,
జగమంతా పరిమళాలు జిమ్మేందుకు
అమృత దీపాన్ని వెలిగించు!.
గతాన్ని మరిచి పోకుండా
అజ్ఞానపు చీకట్లను పారద్రోలుతూ,
సమతా మమతల పూదోటలో
కొత్త సమాజపు చిగురు తొడిగించేందుకు
జ్ఞాన దీపాన్ని వెలిగించు!
నీ ఒక్కడి గుడిసె మూలన కాదు
మిత్రమా...
నలుగురి ఇళ్లలో వెలుగులు నింపేలా
ఒక దీపాన్ని వెలిగించు!

–బాబురావు చల్లగాలి,

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న
'బుధవారం బాధ్వా' పోటీ ఫలితాలు
నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ
95021 56813



అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

నిత్యనూతనం

జ్ఞాపకాలంటే గడిచిన కాలం కాదు,
గుండెలో ఇంకా బ్రతికే ఉన్న కాలం!.
ఎన్ని సంవత్సరాలు గడిచినా,
ఎన్ని ఊర్లు మారినా,
చిన్నప్పుడు వాడిన బడి బాట,
అమ్మ చేతి ముద్ద,
నాన్న భుజం మీద ప్రయాణం...
అన్నీ ఇంకా కళ్ళ ముందే
కదలాడుతూనే ఉంటాయి.
జ్ఞాపకాల బంధం అంటే
దారంతో కట్టినది కాదు,
గుండెతో అల్లినది.
ఫోటోలు మాసిపోవచ్చు,
మనుషులు దూరం కావచ్చు,
కానీ జ్ఞాపకం మాత్రం
ఎప్పటికీ చెరిగిపోదు.
ఒక పాత పాట వింటే చాలు,
ఒక పాత వాసన తగిలితే చాలు,
ఒక్కసారిగా మనసు
వెనక్కి వెళ్ళిపోతుంది.
బాల్యం తిరిగి రాదని తెలుసు,
అయినా బాల్యపు జ్ఞాపకాలే
ఈ రోజు నన్ను బ్రతికిస్తున్నాయి.
నా జ్ఞాపకాల బంధం...
నా గతం కాదు,
నా ప్రాణం!!!.

–డా. ఆళ్ళ నాగేశ్వరరావు (కమల శ్రీ
7416638823.

వీడని బంధం

గడిచిన కాలాన్ని మనసు ముందు నిలబెట్టే మాయాజాలం..
గతాన్ని వర్తమాన కాలంతో ముడివేసి చూపే భూతకాలం...
కనులు మూసినా రెప్పల మాటున కనిపించే దృశ్యాలు..
మనసు పొరల్లో భద్రంగా ఉన్న చిత్రాలు..
చిన్న నాటి అల్లరులు,ఆటపాటలు...
బడి వయసులో పెనవేసుకున్న స్నేహ బంధాలు..
విద్య నేర్పి దారి చూపిన గురువులు...
తప్పు చేసి దెబ్బలు తిన్న గురుతులు...
అమ్మ పాడిన జోలపాటల మధురమైన తేనే చినుకులు..
నాన్న వేలు పట్టి నడిపించిన తీపి గురుతులు...
నా అనుకున్న వారి దగ్గర గడిపిన క్షణాలు
కష్టాల్లో వెంట నిలిచి చేయూతనిచ్చిన ఆత్మీయులు...
జీవితంలో ఓడిపోయి వాడిపోయిన రోజులు జ్ఞాపకమే...
బంతిలా లేచి విజయం సాధించి, చిగురించిన రోజులు జ్ఞాపకమే...
గతానుభవాలను పాఠాలుగా నేర్పే గురువు...
రేపటి జీవితానికి దారి చూపే వెలుగులు...
ఎంత దూరం వెళ్లినా, ఎంతెత్తు ఎదిగినా చెరిగిపోనివి...
ఏళ్ళు గడిచినా, రూపాలు మారినా మాసిపోనివి...
ఒంటరి వేళలో మేమున్నానంటూ పలుకరించే పిల్ల తెమ్మెరలు...
ఎడబాటు వేళలో మదికి సాంత్వనన్నిచ్చే పయ్యేరలు...
కాలం ఆగకుండా వెళ్ళిపోతున్నా నిలిచే బంధం..
మరణం కూడా విడదీయలేని అమరమైన జ్ఞాపకాల బంధం..

–జి. మధు మురళి
భీమారం,
హన్మకొండ

బాల్య స్నేహం

ఊహ తెలియని ప్రాయాన
మనసు మించిన స్నేహాలు
మనసు నిండిన బంధాలు
తెల్లవారినంతనే ఆవిష్కరణాలు
పొద్దుకుంకినా అలవని ఆటలు
బంక మట్టితో కట్టిన బొమ్మరిళ్ళు
బటాణీ పూలతో అలంకరణలు
గురుగులలో చేసిన వంటలు
కొబ్బరి ఆకుతో చేసిన సన్నాయి పీకలు
బొమ్మ పెళ్ళికూతురి సిగ్గులు
దర్పాలు పోయిన పెళ్లి కొడుకూ
సిగ్గులు పడుతూ చేసిన పెళ్లిళ్లు
లేని విందులు మెక్కిన వైనాలు
బొమ్మ బండ్లపై సాగిన ప్రయాణాలు
అంపకాలతో హోరెత్తిన ఏడుపులు
అంబరాన్ని అందిన సంబరాలు
గిర గిరా తిరిగిన బొంగరాలు
ఏడు అడుగుల్లా దగ్గర చేరిన ఏడు పెంకులు
జీవిత కష్టాలై పడగొట్టిన పిచ్చి బంతులు
చెల్లా చెదరైనా మిత్ర బృందాలు
పంచుకొన్న ఎంగిలి తాయిలాలు
పరీక్షల టైం లో చదువు ముచ్చట్లు
అర్ధరాత్రి వరకు చూసిన వీధి నాటకాలు
ఎంత చెప్పుకొన్నా కంచికి చేరని కథలు
ఆ బాల్య స్నేహాల తీపి కబుర్లు

–డా. కామేష్ బద్రి (స్నైలార్క్)

నీ. తలపులలో

కాలం గడిచినా చెరగని ముద్రలే జ్ఞాపకాలు
గుండె గదిలో దాచిన మధుర నిధులే జ్ఞాపకాలు
నిన్నటి నవ్వులు నేటికీ వినిపించే స్వరాలే
నిన్నటి కన్నీళ్ళు నేటికీ తడిమే కళ్ళే
అమ్మ ఒడిలో నిదురించిన ఆ చిన్ననాటి రోజులు
నాన్న భుజంపై ఊరేగిన ఆ బాల్యపు ఊసులు
స్నేహితులతో ఆడిన ఆటలు, పాడిన పాటలు
మనసులో మెరిసే మరపురాని మాటలు
దూరమైనా దగ్గర చేసే అద్భుత బంధం ఇది
కళ్ళు మూసినా కనిపించే కలల వరం ఇది
ఎండలో నీడలా తోడుగా నిలిచే తోడు ఇది
వానలో గొడుగులా ఓదార్చే నేస్తం ఇది
కొన్ని జ్ఞాపకాలు కన్నీటి చుక్కలు
కొన్ని జ్ఞాపకాలు చిరునవ్వు పువ్వులు
మరచిపోదామన్నా మరల మరల గుర్తొచ్చేవి
వదిలిపోదామన్నా వదలక వెంటాడేవి
జీవితమనే పుస్తకంలో అందమైన అధ్యాయం
మనసనే గూటిలో వెలిగే దీపపు కాంతి
జ్ఞాపకాలే లేకుంటే బ్రతుకే శూన్యం
జ్ఞాపకాల బంధమే నా జీవితానికి ప్రాణం.

–రాచర్ల సులోచన
హైదరాబాద్

'తెలంగాణ దీపావళి' పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, ప్రముఖ చరిత్రకారుడు ద్యావనపల్లి సత్యనారాయణ, కళా జనార్థనమూర్తి , సంగనభట్ల నరసయ్య, మారగాని శ్రీనివాసరావు .

హైదరాబాద్, నవంబర్ 11(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ సంస్కృతి, వైవిధ్యాన్ని, వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రముఖ చరిత్రకారుడు ద్యావనపల్లి సత్యనారాయణ రచించిన 'తెలంగాణ దీపావళి' ట్రైబర్ రూరల్ అండ్ టౌన్ ట్రెడిషన్స్ ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దీపావళిలోని విశిష్టత, గిరిజనుల కళా సంపద, గ్రామీణ సాంప్రదాయాలు, ప్రజల ఆధునిక వేడుకలను పుస్తకంలో ద్యావనపల్లి వివరంగా రాశారన్నారు.

గాన సభ అధ్యక్షుడు కళా జనార్థన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య అడపా సత్యనారాయణ, సాహితీవేత్త సంగనభట్ల నరసయ్య, మారగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఒగ్గు కథ పితామహుడు చుక్కా సత్తయ్య



సభలో ప్రసంగిస్తున్న డా॥శంకర నారాయణ. వేదికపై కళాజనార్థనమూర్తి, సి. హెచ్.త్రినాథరావు, బండి శ్రీనివాస్, మిద్దె దినేష్


హైదరాబాద్, నవంబర్ 11(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ సంస్కృతికి మూలమైన ఒగ్గు కథను వంశపారంపర్యంగా కొనసాగించి భవిష్యత్ తరాలకు అందించిన గొప్ప కళాకారుడు చుక్కా సత్తయ్య అని హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ అన్నారు.

చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధుర స్మృతులలో భాగంగా శుక్రవారం ఒగ్గుకథ పితామహుడు చుక్కా సత్తయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చుక్కా సత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఒగ్గు కథను దేశ సరిహద్దును దాటించిన అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన జానపద కళాబ్రహ్మ అని కొనియాడారు.

జానపద, పౌరాణిక నాటకాల్లో ఆయన ప్రదర్శించే అభినయం అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్థనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాయకుడు సి. హెచ్.త్రినాథరావు, బండి శ్రీనివాస్, మిద్దె దినేష్ పాల్గొన్నారు.

అందె శ్రీ

అందె శ్రీ
అందుకుంటారా ఎవరైనా నీ
ఆకట్టుకునే ఆశు కవిత్వ ద్వారా! .
పుట్టేడు మట్టిని
పుటము పెట్టిన పెద్దల, గురువుల
పుణ్య వాక్కులు నిజం చేసిన
నిప్పు కనిక అంద శ్రీ! .
ఉనికికి ఊతమిచ్చిన
ఊరిని ఉప్పరి పనిని మరువక



ఉచ్చరించే ఉదారులు అందెశ్రీ!
ఏమి కవిత్వం అది ఏమి కవిత్వం అది
కొప్పరపు సోదర కవుల జోరు తత్వం అది
కొనయాడదగిన చరిత గలది
కోటికో నూటికో ఒక్కరు అందెశ్రీ!
చదువులమ్మ పలుకు ఇచ్చిన
చదువుల ,కొలువుల బడి ఏల!
చరాచర లోకముల దివ్యజ్ఞాని
చరణ జొచ్చిన సరస్వతి
చరణములు సదా స్మరణము చేయు
చరితార్థుడు, ధన్యుడు అందెశ్రీ !
(నవంబర్ 10, అందెశ్రీ యాదిలో)

–పి.బక్కారెడ్డి
9705315250



ఊపిరిలో ఉప్పెనలు

అణచివేతను తిరగగొట్టే ఎదురు పోటులు
మంచితనాన మానవత్వపు మన్నన తీరులు
పెత్తందార్ల ఒత్తడులపై ఉద్యమాల వీరసోరు
బ్రతుకు బాటలో చిరుగులకు కొత్తదారులు
ఉద్యమ కవుల చేతనలే ఊపిరికి ఉప్పెనలు.
వెట్టిచాకిరి వెతలకు వెన్నపూసల పూరింత
స్వార్థపరుల దౌష్టికాలకు చెర్నాకోలు జులుపు
మదమతుల హుంకరింపులకు మద్దెలదరు
కవి అక్షరాలే సుక్షిత శరణాగతులు రక్షణలు
రాగాల భావన ప్రేరణలే ఉధృత ప్రవాహాలు.
అక్రమార్కుల అడుగులకు మేకుల మేజోళ్ళు
పీడిత జనులకు మేల్కొలుపు ఉద్ధరణలు
బడుగులకు సంస్కరణ వెన్నుతట్టే సంగతులు
ఉద్యమ కవుల మేధ తెలిపి ఒలిచే చైతన్యాలు
అంతరంగాన ఉడుకు పుట్టించే ఎర్రటి ధారలు
ఉద్యమ కవులు చివురుల్లో చింత నిప్పులు
పద బంధాలతో పట్టి వివేకాన్ని నిద్రలేపేరు
సమాజ హితాన్ని తలార పంచే సద్భవులు
అన్యాయాల తాటతీసే తుడుందెబ్బ ధీరులు
సమతకు సదా సేవలిచ్చేబహుకృత వత్సలు

–గజ్జల శ్రీనివాసులు
9573364928

అక్షరాల అగ్నిధారలు

కలం పట్టిన చేతులు కావు... కాలాన్ని ప్రశ్నించిన అగ్నికణాలు
అక్షరాలు పేర్చిన కవులు కారు... అన్యాయపు కోటలను కూల్చిన అస్త్రధారులు
నిశ్శబ్దపు గొంతుకలకు నినాదమై నిలిచిన నిప్పు రవ్వలు,
నలిగిన బతుకుల కన్నీటి చుక్కలకు అక్షర రూపమిచ్చిన ఆత్మబంధువులు
రాజ్యాల రాచరికపు గోడలపై తిరుగుబాటు గీతాలు లిఖించిన వీరులు,
రెక్కలు విరిచిన పేదరికపు పక్షులకు స్వేచ్ఛా ఆకాశాన్ని చూపిన దార్శనికులు
వారి కలంలో సిరా ప్రవహించదు... సమాజపు గాయాల రక్తమే ప్రవహిస్తుంది,
వారి కవితలో పదాలు పలకవు... తరతరాల ఆక్రందనలు ప్రతిధ్వనిస్తాయి
ఆకలి కేకలే వారికి ఛందస్సులు... ఆవేదనలే వారికి అలంకారాలు,
కూలీ చెమట చుక్కలే వారి కావ్యాలు... కన్నీటి బొట్లే వారి అక్షరాలు
అధికారం అహంకారంతో గర్జిస్తే వారి కలం పిడుగై విరుచుకుపడుతుంది,
అణచివేత సంకెళ్లు బిగిస్తే వారి కవిత్వం విముక్తి శంఖమై మోగుతుంది.
వారు రాసింది కేవలం కవిత కాదు... చరిత్ర గుండెల్లో చెక్కిన శాసనం,
వారు పాడింది కేవలం పాట కాదు... ప్రజల గుండెల్లో రగిలించిన చైతన్యం



కవితార్చన

అడ్మిన్: డా॥రాధాకుసుమ
సెల్:99892 41319

"కుసుమ ధర్మన్న కళా పీఠం" సంస్థ ప్రతిరోజు కవిత్వ రచన చేయిస్తుంది. అందులో ముఖ్యమైన కొన్ని కవితలను నేటినిజం పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం..
–సంపాదకులు

తమ పేరు చరిత్రలో నిలవాలని కాదు... జాతి తలెత్తుకుని బతకాలని తపించిన త్యాగధనులు,
తమ కలలకు రెక్కలు కట్టుకోక... సమాజపు బానిస సంకెళ్లను తెంచాలని కలలుగన్న మహనీయులు.
కాలం మారినా వారి కలాలు రేపిన చైతన్యం ఎన్నటికీ చావదు,
తరాలు మారినా వారి అక్షరాల పోరాట స్ఫూర్తి చరిత్ర నుంచి చెరిగిపోదు
ఉద్యమ కవులు... ప్రజల గుండెల్లో వెలిగే విప్లవ జ్యోతులు,
వారి అక్షరాలు ఉన్నంతకాలం అన్యాయంపై పోరాటానికి అంతం లేదు.

–నల్లి సాయిబాబు
9908454667

తెలంగాణ సమీరాలు

కలానికి గళం ఇచ్చి
అక్షరాన్ని ఆయుధం చేసి
నిజాం పాలనను పునాదులతో
పెకిలించినా సాహితీ సమర యోధులు.
ఊరు మనదిరా వాడ మనదిర అంటూ
అత్తో పోదాం రావే మన ఊరి దవాఖానా అంటూ
పాట తూటాలతో
దౌర్జన్యానికి దడ పుట్టించి
సమాజ చైతన్యానికి మేల్కొలిపిన సాహితీ సమీరం
గూడ అంజన్న.
ఆకలి కేకల అణగారిన వర్గాలకు అండగా నిలిచిన
అక్షర శిల్పి కలం హలంతో
అక్షరాలను గునపాలుగా చేసి
దోపిడి దొంగలను గుట్టు విప్పి
గట్టు మిది పెట్టి నా
ఆళ్వార్ స్వామి.
అక్షరాల అల్లికలతో
కరదీపికల కావ్యాలతో
జన చైతన్య దీపికై
జ్ఞాన గ్రంథాలయం తెరిచినా
ఖైదీ తెలంగాణ సాహితీ.
తెలంగాణ సాహితీ వేత్తలు
కార్మిక కర్తలు ప్రజా బంధువులు
కలం ఖడ్గం చేసి చెడును
నరికిన ప్రజా చైతన్య మూర్తులు ఉద్యమ వీరులు
తెలంగాణ సంస్కృతులు.

–పొన్నాల ధనమ్మ వెంకటరెడ్డి



నిర్వహణ
-కందుకూరి శ్రీరాములు
-పెల్లంకొండ సంపత్ కుమార్

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ప్రతి వారం 'జూమ్'లో నిర్వహిస్తున్న "సోమవారం కవిసమ్మేళనం - కవివారం'లో కవులు పాల్గొని చదివిన కొన్నికవితలను నేటినిజం పాఠకుల కోసం..
-సంపాదకులు

పాఠశాల అంటే

పాఠశాల అంటే పుస్తకాలే కాదు
పక్కవాడి పెన్ను అడిగే చోటు
బెల్ కొట్టగానే ఎగిరే పక్షులమైపోయేవాళ్ళం
టీచర్ వస్తున్నారంటే మాత్రం
పిల్లులమైపోయేవాళ్ళం.
స్నేహితులతో నవ్వుల నావలో తేలేవాళ్ళం
పెంచీలు అయితే మా సొంత జాగలే
బ్రేక్‌బోర్డు మా సినిమా తెర
హోమ్‌వర్క్ అంటే కొండంత భయం
బ్రేక్ అంటే ఎక్కడలేని సంబరం!.
టీచర్ ప్రశ్న అడిగితే
పుస్తకం కోసం వెతికేవాళ్ళం
పరీక్షలొస్తే గుండెల్లో దడదడ మొదలయ్యేది
రిజల్ట్ వస్తే మాత్రం ముఖాలన్నీ
దేవుడా నువ్వే దిక్కు! అన్నట్టు ఉండేవి.
ఈ అల్లరి, ఈ నవ్వులు
మేము ఎప్పటికీ మరువలేని జ్ఞాపకాలు!
పాఠశాల అంటే చదువు,
పుస్తకాలు, టీచర్లు మాత్రమే కాదు.
మా నవ్వులు, మా అల్లరి, మా స్నేహాలు కలసిన
ఓ అందమైన ప్రపంచం

- ఎం.పూజిత

చిక్కుప్రశ్న

నేను ఒకటో తరగతిలున్నప్పుడు
మా పుస్తక సంచిలల్ల
పలక బల్పం ఉండుడే ఎక్కువ
మరి గిప్పుడు పలక బల్పం ఏమో కాని
పుస్తకాలు మాత్రం మూటెడు మూటెడు
గిప్పుడే పిల్లమొగ్గల లేత భుజాలపై
ఇదొక్క కట్టెల మోపే మరి!
మేము బడికిపోయే యాలప్పుడు
ఏ,బీ,సీ,డీ లు ,ఒకటి ,రెండ్లు ,అ,ఆ లు ఒస్తే
మహా ఎక్కువ
మరి గిప్పుడు కంప్యూటర్లని టెక్నాలజీ అని
ఆ పసిపిల్లల నెత్తుల మీద
వారికే తెలియని బరువు బస్తాలు పాపం!
మేము సంతోషంగా బిచ్చాట ,ముట్టిచ్చుకునుడు
ఆడుకున్న రోజులవి
మరి గిప్పుడు పిల్లలు ఆడుడా పాడుడా
వారురాగానే గీ ఫోన్ అయస్కాంతం
వాళ్ళను లాగేసుకుంటది
హోంవర్క్ బరువు కొండబరువుకంటే ఎక్కువే
ఇక బయట ఆడేదెప్పుడు పాడేదెప్పుడు
ఒంటికి చెమటపట్టేదెప్పుడు
ఒత్తిడిమంటకు
పిల్లల సంతోషమంతా ఆవిరైపోతుంది
చిన్నప్పుడు పప్పునం అమ్మ తినిపిస్తుంటేనే
ఆడుకుంటూ పాడుకుంటూ తినేటోళ్ళం
కమ్మని కథలు వింటూ నిద్రలోకి జారుకునేటోళ్లం
గిప్పుడు అమ్మలకు తినిపించే తీరిక లేదు
తినిపించినా గిప్పుటి పిల్లలకి తినే వీలు లేదు
మరి గిప్పుటి చదువులు
నైతిక విలువలు పెంచుతున్నాయో
నాశనానికి దారితీస్తున్నాయోఅర్థంకాని చిక్కుప్రశ్నే!

- పి.భవ్య శ్రీ

మా పెంకుటిల్లు

మాది చూడడానికి
పెంకుటిల్లు కావచ్చు కానీ
ఎంత పెద్ద భవనాలైనా
దానిముందు చిన్నబోతాయి.
మా ఇల్లు ఎండకాలంలో చల్లగా
చలికాలంలో వెచ్చగా
వానకాలంలో
ఉరవకుండా ఉంటుంది.
పెద్ద పెద్ద భవనాల్లో
ప్రేమకు కరువుండొచ్చుకానీ
మా ఇంట్లో కాదు
మేము ఉండేది పెంకుటింట్లోనైనా
మేం అందరితో
కలిసి మెలిసి ఉంటాం
పండుగలు వస్తే చాలు మా ఇల్లు
దీపాలతో కలకలలాడుతుంది.
మా ఇల్లు ఎప్పుడూ
శుభంగా ఉంటుంది
మా ఇల్లు
మా మనసుల్లాగే
పెద్దగా ఉంటుంది
ఇల్లు లేకుంటే
మనం జీవించలేము
మా పెంకుటిల్లే
నా ప్రియమైన దోస్తు

- పి.లాస్య

చివరి గుడిసె!

గుడిసెల గుంపులోమిగిలింది
మన్నుగాడి చివరిగుడిసే
చిన్నోడికి అడుగడుగూ భయం
భూమి లేదు భుక్తిలేదు
మన్నుగాడి దగ్గర చిల్లిగవ్వా లేదు
యానాది వేటే జీవనాధారం
అడవి జీవరాశే ఆహారం
భూస్వామిక పదఘట్టన కింద
మన్నుగాడి అణచబడిన
నిశ్చింత కాని నిజజీవితం
యవ్వనం ప్రవేశించినా
చిన్నోడికి పారిపోని భయం
బైరాగి తోడుతో
చివరిగుడిసే మెరిసే
రాజితో విరాజిల్లే
మణియం దొంగ నెపం
మన్నుగాణ్ణి చితకబాదాగా
బైరాగి ఉసిగొల్పితే
మణియం పీకకొరికే రాజి!
భయంతో చిన్నోడి
చెట్టు కొమ్మకు ఉరి
బైరాగి నోట విని
మట్టిలో కలిసే మన్నుగాడు!
రైలు భోగి లో భైరాగి
జీవిత వేదాంతం వల్లేశే
వర్షంలో తడిసేచివరిగుడిసే
శిధిలమైన
స్థలంలోపూలు పూసే.

-రమేశ్ నల్లగొండ

కాలం వేగం ఎంతో !!

మనిషి కాలాన్ని అంకెలతో
గారడి చేస్తున్నాన్ని
కొత్త సంవత్సరమని
దశాబ్దమని
శతాబ్దమని
నాల్గు యుగాలని లెక్క వేస్తూ
పోకడ పోతున్నాడు.
కాలం అంటుంది !
మనిషీ ! నీకే లెక్కలు కట్టి
మట్టిలో కలిపేస్తానని !.
పేరుకే గడియారం !
పేరుకే క్యాలెండర్ !
కాలం ఎవరి లెక్కలకు అందనిది
కాలం వేగం ఎంతో
ఊహకే అతీతం !!.
కాలమానిని ఎక్కడా లేదు
కాలం వేగానికి "తండ్రి తాత"
"మనుమడూ తాతే"
"అమ్మాయేమో అమ్మమ్మ !"

-కందాళై రాఘవాచార్య
8790593638

కర్తవ్యం

నిజమే మిత్రమా!
నువ్వన్నట్టు
నీళ్లు తాగి బతుకుదాం
వ్యాపారులు ధనదాహంతో
బియ్యాని రెక్కలు తొడుగుతున్నవేళ
చక్కెర చేదెక్కిపోతున్నవేళ
ఆయిల్
ధర ఆకాశాన్నంటుతున్నవేళ
కృత్రిమ కరువును
ఏల్యాబ్‌లో
సృష్టిస్తున్నారో తెలియని వేళ
ధరలబాంబ్
న్యూక్లియర్ బాంబుకంటే
భయంకరమ్మైందనే సోయి
ఏలికలకు లేని వేళ
నిండుజేబుతో మార్కెట్ కెళితేగానీ
నగం బరువు సంచి కూడా
ఇంటికి రానివేళ
మిత్రమా! నువ్వన్నట్టు
నీళ్లే తాగి బతుకుదాం
ముమ్మాటికీ నీళ్లేతాగి బతుకుదాం
కానీ నిప్పులు కక్కుదాం

- ఎన్.నరేశ్ చారి

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

-మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్

ఆదిలాబాద్, నవంబర్ 11: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ సీతారాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు రానున్న వేసవిలో ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతపై ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున విలీన గ్రామాల రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వరికి బదులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి పెట్టాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి లాభదాయక పంటలు సాగు చేయాలని సూచించారు.

వెంటవెంటనే రెండు రోడ్డు ప్రమాదాలు.. నలుగురికి తీవ్ర గాయాలు

సంగారెడ్డి, నవంబర్ 11: రోడ్డుపై అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డిలో చోటుచేసుకున్న ఓ ప్రమాదం హెచ్చరిస్తుంది. ఒకే సమయంలో రెండు సార్లు రోడ్డు ప్రమాదం సంభవించడంతో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. కాగా.. ఎమ్మెల్సీ అంజిరెడ్డి.. ఆయన సొంత కారులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే..పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలోని ఓఆర్ఆర్ రహదారిపై వెళ్తున్న ఓ కారును.. కొల్లూరు సమీపంలో లారీ ఢీకొట్టింది. కారులో నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తుండగా.. వారికి స్వల్ప గాయాలయ్యాయి. భయభ్రాంతులకు గురైన వారు.. కారు నుంచి కిందకు దిగారు. అదే సమయంలో వెనుక నుంచి వస్తోన్న మరో కారు.. ఆ నలుగురు వ్యక్తులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో.. ఆ రోడ్డు గుండా ప్రయాణిస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు.



ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు
శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి పేరుతో స్థాపించిన
డా॥ పట్టాభి కళా పీఠము
(ప్రతిభకు పట్టాభిషేకం)
(రి. 234/2010)
ఫ్లాట్ నెం. ఎ/404, శివ గ్రీన్ వ్యాలీ, గోరంట్ల, గుంటూరు - 522 034.

ఆహ్వానము

డా॥ పట్టాభి జయంతి –
పట్టాభి అవార్డ్స్–2025 ప్రదానోత్సవ సభ
(సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేకం)

తేది : 14-11-2026 (2వ శనివారం)
వేదిక : పెన్షనర్ల భవనం
తాలూకా కాంపౌండ్, బ్రాడీపేట, గుంటూరు.
సమయం : ఉదయం 10 గం॥లకు

సభా కార్యక్రమం

సభాధ్యక్షులు :
డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్
అధ్యక్షులు, డా॥ పట్టాభి కళాపీఠము

ముఖ్య అతిథి :
గౌ॥ శ్రీమతి పాడపాటి తేజస్వినీ గారు
అధ్యక్షురాలు, ఆం.ప్ర. సృజనాత్మక, సాంస్కృతిక సమితి, అమరావతి

విశిష్ట అతిథి :
ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు
ఉపకులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్

విశిష్ట అతిథి & పుస్తక ఆవిష్కర్త :
డా॥ ఓలేటి పార్వతీశం గారు
దూరదర్శన్ విశ్రాంత కార్యక్రమ నిర్వహణాధికారి, హైదరాబాద్
డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్ గారు ముద్రించిన
'శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి రచనలు–సమాలోచన' పుస్తకావిష్కరణ

ఆత్మీయ అతిథులు :
ఆచార్య పి. బ్రహ్మాజీరావు గారు
ప్రొఫెసర్, నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు
ఆచార్య మక్కెన శ్రీను గారు
ప్రొఫెసర్, ఎన్.టి.ఆర్. పశువైద్య కళాశాల, గన్నవరం

శ్రీ తూములూరి నారాయణదాసు – వినయాదేవి స్మారక
జీవిత సాఫల్య పురస్కారం
ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు
ఉపకులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్
(రూ. 10,000/– నగదు, శాలువ, ప్రశంసాపత్రము, జ్ఞాపిక)
ప్రదాత : డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్, గుంటూరు

శ్రీ పావులూరి మోహన్‌రావు స్మారక ప్రతిభా
స్త్రీ శక్తి పురస్కారం
శ్రీమతి బి.వి. శివకుమారి గారు
అసిస్టెంట్ డైరెక్టర్, వ్యవసాయశాఖ, గుంటూరు
(రూ. 5,000/– నగదు, శాలువ, ప్రశంసాపత్రము, జ్ఞాపిక)
ప్రదాత : డా॥ జి. ఝాన్సీలక్ష్మి, గద్వాల్

2025 సంవత్సరానికి జాతీయస్థాయిలో వివిధ రంగాల్లో లబ్ధప్రతిష్ఠులైన నవరత్నాలకు రూ. 1,000/- నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువతో ప్రతిభా పురస్కారాల ప్రదానం

ప్రక్రియ	పురస్కార గ్రహీత	ప్రదేశం
1. విద్య	డా॥ టి.జె. రాజేంద్రప్రసాద్	గుంటూరు
2. చరిత్ర-పరిశోధన	శ్రీ పంచుమర్తి సత్యనారాయణ	గుంటూరు
3. మీడియా	డా॥ ఓలేటి పార్వతీశం	హైదరాబాద్
4. గానం	శ్రీ తాతా బాలకామేశ్వరరావు	హైదరాబాద్
5. రంగస్థల నటులు (సుబ్బిశెట్టి ఫేమ్)	శ్రీ ఆలకుంట శ్రీనివాసరావు	అద్దంకి
6. పత్రికారంగం	శ్రీ బైసా దేవదాసు	హైదరాబాద్
7. వైద్యరంగం	ప్రా॥ ఎమ్. ముత్తారావు	లాం, గుంటూరు
8. పర్యావరణం	ప్రా॥ పి. బ్రహ్మాజీరావు	గుంటూరు
9. సాహిత్యం (కథ)	శ్రీ వడలి రాధాకృష్ణ	చీరాల

ప్రతిభామూర్తులకు సత్కారం

1. శ్రీ పొత్తూరి సుబ్బారావు గారు, సంపాదకులు, సాహితీ కిరణం మాసపత్రిక, హైదరాబాద్
2. శ్రీమతి మన్నే అనూరాధ గారు, గుంటూరు. Sr. Manager (Retd.), Union Bank of India (Andhra Bank)
3. శ్రీ ఎమ్. శ్రీనివాసరావు గారు, గుంటూరు, Asst. General Manager (Retd.) Union Bank of India (Andhra Bank),
4. శ్రీ అమరనేని వెంకటేశ్వర్లు గారు, హైదరాబాద్ Circle Inspector (Retd.)
5. శ్రీ ఎమ్. వెంకట కిషోర్ గారు, కిషోర్ గ్రాఫిక్స్, విజయవాడ.
6. చి॥ పెద్ది అభినవ కార్తికేయ, 4th Class, National Public School, White Field, Bangalore



జూబ్లీహిల్స్‌లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఛాయా లిటరేచర్ ఫెస్టివల్ (సీఎల్ఎఫ్) 2వ ఎడిషన్ నవంబర్ 14,15 తేదీల్లో నిర్వహించనున్న ఛాయా సాహిత్యోత్సవం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కె.శ్రీనివాస్, పీటర్ కాన్‌స్టెంటైన్, కుప్పిలి పద్మ, మోహన్, అరుణాంక్

మరణానంతరం కూడా వైద్య విద్యకు సేవ



నీలమ్మ పార్థివ దేహ స్వీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేసిన గాంధీ సూపరింటెండెంట్ ఉషారాణి.

హైదరాబాద్, నవంబర్ 11(నేటినిజం ప్రతినిధి): ప్రముఖ పరిశోధకుడు ఆచార్య జయధీర్ తిరుమలరావు సతీమణి రెపల్లె నీలమ్మ పార్థవదేహాన్ని మంగళవారం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందిన ఆమె సోమవారం రాత్రి కన్నుమూశారు. జయధీర్ తిరుమలరావు సేకరించిన ఆద్యకళకు, సంబంధించిన చారిత్రక వస్తువుల భద్రత, సంరక్షణలో నీలమ్మ, కీలక పాత్ర పోషించారు. గాంధీ అస్పత్రి సూపరింటెండ్ ఉషారాణితో పాటు వైద్యులు పార్థివదేహ స్వీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతకు ముందు నీలమ్మ నేత్రాలను ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రికి అందజేశారు. నీలమ్మ భౌతిక కాయానికి ఎమ్మెల్సీలు కొదండరాం, గోరటి వెంకన్న, ప్రజా గాయని విమలక్క, కె. శ్రీనివాస్, సుధా గోపరాజు, కుప్పిలి పద్మ, ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ఈమని శివనాగిరెడ్డి పివోదబ్ల్యూ సంధ్య సజయ, దాసోజు లలిత, ఏకే ప్రభాకర్, జూలూరు గౌరీశంకర్, వీక్షణం వేణు, బైస దేవదాసు, బి.యస్.రాములు, బి.నరసన్, జర్నలిస్టు మల్లయ్య గౌడ్, కాల్వ మల్లయ్య, వేద కుమార్, నందిగం కృష్ణారావు, న్యాయవాది కొండవ్వ, మట్టిమనిషి పాండు, కొండవీటి సత్యవతి, భూపతి వెంకట్యేర్లు కందుకూరి రమేష్‌బాబు, ఓమ్ని రమేష్, ప్రొఫెసర్ భగవంత్‌రెడ్డి, కొండా నాగేశ్వర్ విజయ బాబు, గూడూరు మనోజ తదితరులు నివాళులర్పించారు. జయధీర్ తిరుమలరావుతో పాటు వారి కుమార్తె శివాని, కుమారుడు ఆదిత్యను వారంతా ఓదార్చారు.

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి.
కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1926వ రోజు 'చిత్రకళ' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'చిత్రకళ' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం. -సంపాదకులు

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
అడ్మిన్ & నిర్వహణ
డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్‌రావు,
9441046839



చిత్రాతిచిత్రం!

చిత్రాలు!
బల్ అందమైన
ఊహల ఊయల లూపే
కుంచెవిన్యాసాలు
కళాహృదయంలో ఉబికే
ఉత్సాహ తరంగాలు!
అక్షరానికి ముందే
ఆదిమానవుని గుండెలో
ఊసులు కుడ్యచిత్రాలు.
చిత్రలేఖ గీసిన చిత్రంతో
ఉషా అనిరుద్ధుల ప్రేమ
ఫలించిన ప్రణయం పరిణయం!
రాకుమార్తెల చిత్రాలు
వివిధదేశాలు రాజ్యాలకు పయనం
పటిష్ట వివాహబంధాలతో
రాజ్యాలు, దేశాల మధ్య ఐక్యతారాగం!.
అజంతా ఎల్లోరా కుడ్యచిత్రాలు
కలువల కన్నులు పొడవైన
కురుల అలలతో
జలజలపొంగిన కుంచెల అందాలు
మధుబన్ గోండు చిత్రాలు
అమాయక పల్లీయుల
గిరిజనుల కళాఖండాలు
సృజనాత్మకతకు దర్పణాలు
మ్యూజియాలలో చిత్రాలు
నాటి ఆకృతి దాల్చినిలిచిన
మేటి సృజనాత్మకతకు నిలయాలు.
బాల్యంలోనే పసివారిచేతిలో
పెన్సిల్ గీతలు
భావికి బంగరు బాటలు
బొమ్మలతో అక్షరాలు నేర్పుతూ
భాషలకు వేయాలి పునాదులు.
రాజారవివర్మ కుంచెలో
సాక్షాత్కారం దైవస్వరూపాలు
అడవి బాపిరాజు
రవీంద్ర కవీంద్రుని
బాపూ బొమ్మలు
సజీవ స్వరాలు
ఆర్.కె.లక్ష్మణ్ కామన్ మాన్
మనమే!
గీతలు రంగులు
కుంచెతో హంగుల పొంగులు
దైవం గీసిన ప్రకృతి ప్రాణులు
మనోవికారాలతో
సదా యుద్ధం
కళాకారుల కుంచెలు
సదా నిశ్శబ్దం!.

-ఎ.రాజ్యశ్రీ

మనో చిత్రాలకు రూపం

చిన్నప్పుడు రోడ్డుమీద
తెల్లని ముత్యాల రంగు సుద్దతో
గీసిన హనుమంతుని బొమ్మ
చూసిన నా కనులు
మనసులో ముద్రించిన రూపం
మరువలేను ఏనాటికీ
బతుకుతెరువు కొరకు
ఆనాటి చిత్రకారుడు
వేసిన బొమ్మ అపురూపం.
కుంచెను రంగుల్లో ముంచి
వేసే మంచి చిత్రాలు
కాగితం పైన మాత్రమేనా
కుడ్యాలపైనా చిత్రించిన
వర్ణ సౌందర్యం
అజంతా నాటి కళకు దర్పణం.
పక్షులు జంతువులు ప్రకృతి
చెట్టు పుట్టా
పౌరాణిక ఘట్టాలు
భారత భాగవత రామాయణాలు
చిత్రకారుని చేతిలో
వొంగి లొంగిపోయి
కనువిందు చేస్తాయి.
బొమ్మ గీసిన బాపూ
బొమ్మకు ప్రాణం పోసి
అమ్మాయిని అందంగా గీసి
అందరి మనసులో చొరబడ్డాడు.
అంతర్జాతీయ ఖ్యాతి
ఆర్జించిన రాజా రవివర్మ
ఎమ్మెఫ్ హుసేన్ గిల్
చిత్రకళకు
ఖ్యాతిని చేకూర్చిన వైభవం.
అంజలి వేసే చిత్రాలు
మనసును ఆకట్టుకునే మంత్రాలు
తత్తరపాటు లేక ఎంతో సహనంతో
సప్తవర్ణాల గీతలు
కాగితానికే ఆభరణాలు!!.

-డా. చీదెళ్ళ సీతాలక్ష్మి

జీవితమే చిత్రకళ

జీవితమనే తెల్లని కాగితంపై
కాలమనే కుంచెతో గీసే చిత్రం!
ఆశల రంగులు అద్దుకుంటూ
ఆనందాల అందాలు నింపుకుంటూ!.
బాల్యమనే తొలి రంగుతో మొదలై
యవ్వనవర్ణాలతో విరిసిపోయి
అనుభవాల గీతలతో సాగిపోతూ
జ్ఞాపకాల చిత్రాలుగా మిగిలిపోతుంది!.
కష్టాలనే నల్లని రంగులు వచ్చినా
ధైర్యమనే వెలుగుతో చెరిపేయాలి!
కన్నీటి చుక్కలు జారినా
చిరునవ్వుల రంగులు అద్దుకోవాలి!.
ప్రతి మనిషి ఓ చిత్రకారుడే!
తన భవితకు తానే రూపశిల్పి!
విధిరాసిన గీతలు మారకపోయినా
విజయవర్ణాలు మనమే నింపుకోవాలి!.
అందమైన రూపమే చిత్రకళ కాదు
అంతరంగాన్ని ఆవిష్కరించడమే కళ!
ప్రేమను పంచే హృదయం ఒక రంగు
మానవత్వం నింపే
జీవితం ఓ కళాఖండం!.
చివరి మజిలీ చేరేలోపు
చెరగని చిత్రమై నిలిచిపోవాలి!
చూసిన ప్రతి
హృదయం మురిసిపోయేలా
జీవితమే
ఓ అద్భుత చిత్రకళ కావాలి!.

-డా.అరుణాపరంధాములు

చిత్రాలు గీసే విచిత్ర కళ

కళలన్నీ కలగలిపితే
అరుపది నాలుగు!
చిత్రకళ
ఒక విచిత్రమైన నైపుణ్య కళ!
రేఖలతో ఎన్నో ఆకారాలు
జంతువులు, పక్షులు, మనుషులు
చిత్రకళకు కావేవీ అనర్హాలు ఎప్పుడూ!
నిలువు, వంకర, అర్ధవృత్త రేఖలతో
రూపొందుతుంది ఒక సజీవ చిత్రం!
పెన్సిలుతో రూపొందే
చిత్రాలు రమ్యం!
గోరుతో వేసే
నఖచిత్రాలు అద్భుతం!
కేన్వాసుపై
కుంచెతో వేసే చిత్రాలు
సమపాళ్లలో రంగులద్దితే
సజీవ చిత్రాలే!
వర్ణచిత్రాల వైభవం
వర్ణనాతీతం!
తైలవర్ణ చిత్రాలు
తలతిప్పుకోనీయవు!
అలనాడు పరిణయార్థం పంపేవారు
యువరాణి చిత్రాన్ని
ఎవరో యువరాజుకు!
సుందరి శిరోజాన్ని చూసి
ఆమె బొమ్మ వేసేవారు!
పడతి పద గమనం చూసి
నర్తకిగా చిత్రించే వారు!
గుహల్లో కుడ్య చిత్రాలు సజీవం!
నాడు
బాపూ, రవివర్మల చిత్రాలు ప్రసిద్ధం!
నేడూ రాణిస్తున్న చిత్రకారులు
మనిషిని చూసి చిత్రం గీసే నిపుణులు
బాల్య చిత్రాన్ని
యవ్వనవతిగా చిత్రించేవారు
ఉన్నారు నేడు దేశంలో ఎందరో!
అందగత్తెను పోల్చుతారు బాపూ
బొమ్మతో!
మనసంతా శ్రద్ధతో కేంద్రీకరించి
అలుపు, సొలుపు లేక చిత్రీకరించే
చిత్రకారుని చిత్రాలు చిరస్మరణీయం!!.

-కోలా సత్యనారాయణ

సజీవ కావ్యవేదిక

సప్త వర్ణాల సవ్వడిలో
మూగబోయిన భావాల అలికిడిలో
తెల్లని కాగితపు కౌగిలి ఒడిలో
జీవం పోసుకునే వర్ణాల కళ.
కుంచె చేతపట్టి కదిలితే
రేఖలన్నీ ఊయలలూగే వేళ
తెల్లని తెరపై వికసిస్తుంది
వర్ణమాలల
ఒక సరికొత్త కలల లోకం.
నీలిమేఘాల హృదయాన్ని దించి
కంటిపాపలో నింపుకున్నట్లు
ప్రకృతి సొగసులన్నీ తలవంచి
కిందికి జారినట్టుంటాయి ఆ చిత్రాలు.
మాటలకందని మౌన వేదనకు
రూపం ఇస్తుంది ఈ కళా రూపం
గుండె లోపలి భావోద్వేగాలను
బయటపెట్టే అద్భుత దర్పణం.
కాగితంపై రంగుల అడుగులతో
సృష్టికి ప్రతిసృష్టి చేసే మాయాజాలం
జీవితపు రంగులన్నీ కలిపి అద్దే
ఈ చిత్రకళే
ఒక సజీవ కావ్య వేదిక!.

-గుండవరం కొండల్ రావు

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.